సాక్షి 24|7
సిద్దిపేట
గురువారం 24-8-2017






అందరికీ ఒకే డిజైన్ చీరలను ఇవ్వకుండా వయసును బట్టి ఇవ్వాలని ప్రణాళిక సిద్ధం చేశారు.



18- 40 ఏళ్ల మధ్య మహిళలకు డిజైన్లు, బతుకమ్మ పండుగను ప్రతిబింబించే బొమ్మలతో కూడిన చీరలు అందిస్తారు.



40 ఏళ్లు పైబడిన వారికి హుందాగా ఉండేలా ప్లెయిన్, చిన్న డిజైన్‌తో పాటు, బార్డర్ ఉన్న చీరలను పంపిణీ చేస్తారు.



సిరిసిల్లలో నేసిన చీరలను సూరత్ పంపించి ప్రింటింగ్, డైయింగ్ చేయిస్తున్నారు.

బతుకమ్మ కానుక

- ప్రతీ మహిళకు చీర పంపిణీ
- వయసుల వారీగా డిజైన్
- సిరిసిల్ల, సూరత్‌లో తయారీ
- సెప్టెంబర్ తొలి వారంలో జిల్లాకు..
- భద్రపరిచేందుకు గోదాములు సిద్ధం
- గ్రామ కమిటీలకు పంపిణీ బాధ్యత


తీరొక్క చీర!

బతుకమ్మ చీరల పంపిణీ ఇలా..

డివిజన్	అర్హులు
సిద్దిపేట	1,78,841
గజ్వేల్	98,693
హుస్నాబాద్	71,653
మొత్తం	3,49,187

సాక్షి, సిద్దిపేట: తెలంగాణ మహిళ ఆత్మగౌరవ ప్రతీక.. బతుకమ్మ. ఈ పండుగ నాడు ప్రతి ఇంటా ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని ఈసారి ప్రభుత్వం కొనసాగించనుంది. అర్హులైన మహిళలకు తీరొక్క చీరను కానుకగా ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. ఆహార భద్రత కార్డుల్లో పేరుండి 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు చీరను అందచేయనుంది. బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కానుకగా అందచేసే చీర లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జిల్లాలో పూర్తయ్యింది. జిల్లాలోని 22 మండలాల పరిధిలో ఉన్న ఆహార భద్రత కార్డుల వివరాలు ఇప్పటికే సేకరించారు. కార్డుల్లో పేరుండీ, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ చీర అందిస్తారు. జిల్లాలో 3,49,187 మంది చీరలు పొందేందుకు అర్హత సాధించినట్లు అధికారులు ప్రకటించారు. సిద్దిపేట డివిజన్‌లో 1,78,841, గజ్వేల్

- మిగతా 2లో ▸



సందడి షురూ!



చవితి వేడుకలకు ముందే రోడ్లపై సందడి మొదలైంది. ఇప్పటి నుంచే వినాయక ప్రతిమలు, పత్రి, పూజా సామగ్రి కొనేవారు కొందరైతే.. మండపాల్లో ప్రతిష్ఠించేందుకు భారీ విగ్రహాలను తీసుకెళ్తున్న వారు ఇంకొందరు. వీటిని డప్పుచప్పుళ్లు, నృత్యాలు, కేరింతలతో ఊరేగింపుగా తరలిస్తుండటంతో రహదారులపై కోలాహలం నెలకొంటోంది.

- ఫొటో: స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

సబ్సిడీ సెనగ

- జిల్లాలో శనగ పంటే కీలకం..
- 33 శాతం సబ్సిడీపై రూ.5,815కు ఇవ్వాలని నిర్ణయం
- బహిరంగ మార్కెట్ ధరకు, సబ్సిడీ ధరకు వ్యత్యాసమేదీ?
- రైతులకు తప్పని విత్తన భారం



గజ్వేల్: ఖరీఫ్‌లో ప్రతికూల పరిస్థితుల కారణంగా పంట నష్టానికి గురైన తరుణంలో రబీలోనైనా ఊరట పొందాలనుకున్న రైతులు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో రబీకి సంబంధించి

- మిగతా 2లో ▸

రైతుల భూముల్లో

హైటెన్షన్



తమ భూముల్లో తమకు తెలపకుండా హైటెన్షన్ విద్యుత్ తీగలు, టవర్లు వేసేందుకు యత్నిస్తూ, తిరిగి తమపైనే ఎదురు కేసులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చిన్న గుండవెల్లిలో జరుగుతున్న సోలార్ పవర్ ప్లాంటు పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు.

వివరాలు 16లో ▶



681 రేషన్ షాపుల్లో ఈ పాస్ అమలు


రైస్‌మిల్లులో బియ్యాన్ని పరిశీలిస్తున్న డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

బెజ్జంకి(సిద్దిపేట): జిల్లాలోని 681 రేషన్ దుకాణాల్లో ఈ పాస్ విధానం అమలవుతోందని సిద్దిపేట డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. తోటపల్లిలో గురువారం రేషన్ షాప్‌తో పాటు రైస్‌మిల్లును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 2.81 లక్షల మంది లబ్ధిదారులుండగా ఈ పాస్ విధానంతో 2.35 లక్షల మందికి ఇప్పటి వరకు సరుకులను సరఫరా చేసినట్లు తెలిపారు. ఈ పాస్‌లో వస్తున్న సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఇంజనీర్లను నియమించామన్నారు. ప్రతి ఒక్కరు ఈ నెల 25లోగా రేషన్ సరుకులు తీసుకోవాలని, వేలిముద్రలు రానివారికి వీఆర్‌ఓల ద్వారా డాటాను సేకరిస్తామన్నారు.


కొమురవెల్లివాసికి జాతీయ అవార్డు


గౌలికర్ శ్రీనివాస్

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లికి చెందిన గౌలికర్ శ్రీనివాస్‌కు లెజెండ్ ఆఫ్ ఇండియా అవార్డు లభించింది. గుంటూరులో సీసీఐ ఆఫ్ ఇండియా సెమినార్ నేషనల్ ప్రెసిడెంట్ అనంతశర్మ, వైస్ ప్రెసిడెంట్ చదలవాడ హరిబాబు ఈ అవార్డును బహూకరించారు. గౌలికర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో ప్రావీణ్యం ఉన్న వ్యక్తులను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేస్తారని, కొమురవెల్లి మల్లన్నతో పాటు వివిధ గ్రామ దేవతలపై ఐదేళ్లుగా దర్శకత్వం, ఫోక్ సాంగ్స్ రాసినందుకు ఈ అవార్డు లభించిందన్నారు.

‘కాళేశ్వరం’తో ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం

తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాశ్‌రావు


వర్గల్ ఆలయం వద్ద కుటుంబసభ్యులతో ప్రకాశ్‌రావు

వర్గల్(గజ్వేల్): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్‌రావు తెలిపారు. బుధవారం వర్గల్ విద్యా సరస్వతి క్షేత్రానికి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా తన మనవడికి అక్షరభ్యాసం చేయించి.. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రైతులను సాగునీటి కష్టాల నుంచి గట్టెక్కించి రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చాలన్నదే సీఎం కేసీఆర్ అభిమతమని చెప్పారు. ఇందులో భాగంగానే ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందన్నారు. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాదికి గోదావరి జలాలు పొలాలకు అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. వర్గల్ క్షేత్ర సందర్శన మరచిపోలేని అనుభూతిని కలిగించిందన్నారు. ఆయన వెంట గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకులపల్లి రాంరెడ్డి ఉన్నారు.

28న స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలు

సిద్దిపేటఎడ్యుకేషన్: జిల్లా స్కూల్‌గేమ్స్ వాలీబాల్ పోటీలు ఈ నెల 28, 29 తేదీల్లో మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు డీఈఓ కృష్ణారెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుజాత ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 28న అండర్ 17 బాలబాలికలకు, 29న అండర్ 14 బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎంఈఓలు, పీడీలు వారి జట్లను పోటీలకు పంపించాలని సూచించారు. క్రీడాకారులు బోనఫైడ్ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకోవాలన్నారు.

హలో 181

- మహిళల రక్షణకు హెల్ప్‌లైన్ నంబర్
- అవగాహనకు అధికారులు సిద్ధం

జగదేవ్‌పూర్(గజ్వేల్): మహిళలపై దాడులు, లైంగిక వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కొత్త హెల్ప్‌లైన్ నంబర్ 181 అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో ఈ హెల్ప్‌లైన్.. మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేయనుంది. ఈవ్ టీజింగ్, గృహహింస, లైగింక వేధింపులు.. వీటిపై హెల్ప్‌లైన్‌ను ఎలా సంప్రదించాలనే దానిపై ఈ శాఖ అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతోంది.

హెల్ప్‌లైన్ పనితీరు ఇలా..

- 181 రోజులో 24 గంటలూ పని చేస్తుంది. మహిళలు, యువతులు తమకెదురైన సమస్యను చెబితే.. తక్షణమే పరిష్కరిస్తారు.
- ×షీ₹ టీమ్స్ ఈ హెల్ప్‌లైన్ నంబర్‌తో ఇకపై అనుసంధానమై పని చేస్తాయి. పనిచేసే చోట వేధింపుల నివారణకు జిల్లా స్థాయిలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ, స్థానిక ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేస్తారు.
- డిప్రెషన్, ఆత్మహత్య చేసుకునే స్వభావం గల వారికి సైకాలజిస్టులు, సైక్రియాట్రిస్ట్‌ల చేత ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పిస్తారు.
- సమస్యలను సమయ పరిమితి లేకుండాయంతో పాటు రికార్డు చేసుకుంటారు. అవసరాన్ని బట్టి మహిళలకు చట్టపరమైన కౌన్సెలింగ్ ఇప్పిస్తారు.

ఫోన్ చేస్తే చాలు: స్వప్న

181 టోల్ ఫ్రీ నంబర్. ఇంటా బయటా ఇబ్బందులకు గురయ్యే ఆడవాళ్లు ఎవరైనా ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చని మహిళ, శిశు సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి అధికారిణి స్వప్న తెలిపారు. మహిళలు, యువతులు ఆపద సమయంలో ఉంటే వెంటనే ఈ నంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చన్నారు. కొందరు యువతులు, విద్యార్థులు.. షీ టీమ్‌లకు సమాచారం అందిస్తే పరువు పోతుందని వెనుకడుగు వేస్తున్నారని, 181కు ఫోన్ చేస్తే సమాచారం బహిర్గతం కాదని, రహస్యంగానే సమస్య పరిష్కారమవుతుందని ఆమె తెలిపారు. ముందుగా అంగన్‌వాడి స్థాయిలో అవగాహన తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.



మంచి నిర్ణయం: ఎంపీపీ రేణుక



రోజూ ఎక్కడో చోట మహిళలు, యువతులపై నేరాలు ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని అరికట్టడానికి ప్రభుత్వం నూతనంగా 181 నంబర్‌ను ప్రవేశపెట్టడం మంచి నిర్ణయం. ఈ నంబర్‌తో మహిళలకు మరింత రక్షణ కల్పించినట్టవుతుంది. ఇప్పటికే షీ టీమ్ లు ఉన్నాయి. ఇప్పుడు 181తో మహిళలకు మరింత రక్షణ పెరుగుతుంది. వరకట్న వేధింపులు, రోడ్లపై ఆకతాయిల వేధింపులకు దీంతో అడ్డుకట్ట పడుతుంది.

సబ్సిడీ సెనగ

▶మొదటిపేజీ తరువాయి

ప్రధాన పంటగా ఉన్న శనగ విత్తనం భారంగా మారనుంది. గతేడాదితో పోలిస్తే ఈసారి ధర మరింత పెరిగినట్లు వస్తున్న వార్తలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

జిల్లాలో వచ్చే రబీ సీజన్‌లో 15 వేల హెక్టార్లకుపైగా శనగ సాగులోకి వచ్చే అవకాశముంది. ఇందుకు 10 వేల క్వింటాళ్లకు పైగా సబ్సిడీ విత్తనాలు అవసరం. ఇక, మొక్కజొన్న 20 వేల హెక్టార్లకు 4 వేల క్వింటాళ్ల విత్తనం, పొద్దు తిరుగుడు 9 వేల హెక్టార్లకు 537 క్వింటాళ్ల విత్తనం, వేరుశనగ 4 వేల హెక్టార్లకు 600 క్వింటాళ్ల విత్తనం కావాల్సి ఉంటుంది. ఇకపోతే యూరియా 23,089 మెట్రిక్ టన్నులు, డీఏపీ 10,982 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 18,571 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 9,464 మెట్రిక్ టన్నులు అవసరం. ప్రస్తుతం సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ చర్చనీయాంశమైంది. ఈ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందించాల్సి ఉండగా దానిని 33 శాతానికి తగ్గించి ధర పెంచి విక్రయించడానికి ప్రభుత్వం సిద్ధం కావడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. గతేడాది కిలో విత్తనానికి 33 శాతం సబ్సిడీపై రూ.63.50కు అందించాలని నిర్ణయించారు. అప్పట్లో పంపిణీ సమయానికి బహిరంగ మార్కెట్లో శనగలు క్వింటాలు రూ.8,500 పలికింది. కానీ రైతులు పండించి అమ్మే సమయానికి ధర అమాంతం పడిపోయింది. రైతుల ఉత్పత్తులకు రూ.4,500–5,000 మాత్రమే పలికింది. ఇదే క్రమంలో ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో శనగలు రూ. 5,500–6,000 పలుకుతుండగా ఈ ధరకంటే తక్కువకు సబ్సిడీ శనగ విత్తనాలు అందుతాయేమోనని రైతులు భావించారు. కానీ ప్రస్తుత శనగ విత్తనాల బహిరంగ మార్కెట్ ధరను ప్రభుత్వం రూ. 8,680 (క్వింటాళు)చొప్పున లెక్కకట్టి ఇందులో 33 శాతం సబ్సిడీ పోనూ రూ.5,815 లెక్కన రైతులకు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు పత్రికల్లో ప్రకటనలు వెలువడ్డాయి. విత్తన ప్రాసెసింగ్ పేరుతో ధర పెంచడం వల్ల రైతులకు భారం కానుంది. ధర నిర్ణయం జరిగిపోయినట్లు పత్రికల్లో ప్రకటనలు వెలువడినా జిల్లాలకు ఇంకా అధికారికంగా ఆదేశాలు అందలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ధర విషయంలో పునఃసమీక్ష జరపాలని రైతులు కోరుతున్నారు.



సబ్సిడీపై అందజేయనున్న శనగ విత్తనాలివే...

కేసీఆర్ కుటుంబంపై ప్రేలాపనలు సరికాదు

సిద్దిపేటఎడ్యుకేషన్: కేసీఆర్ కుటుంబంలో నాలుగు ఉద్యోగాలంటూ టీడీపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ప్రేలాపనలు చేయడం సరికాదని టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా సమన్వకర్త మెరుగు మహేష్ అన్నారు. బుధవారం మంత్రి హరీశ్‌రావు ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం ప్రాణాలకు తెగించి పోరాడిన విషయం మర్చిపోవడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాల విషయంలో యువతను రెచ్చగొట్టి టీడీపీ, కాంగ్రెస్ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే వివిధ సంస్థల ద్వారా 27 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. భవిష్యత్‌లో మరో 85 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు రామ్మోహన్, రమాకాంత్, నాగరాజు, శ్రీనివాస్, రమేశ్, సుమన్ పాల్గొన్నారు.

తీరొక్క చీర!

▶మొదటిపేజీ తరువాయి

డివిజన్‌లో 98,693, హుస్నాబాద్ డివిజన్‌లో 71,653 చీరలు అందించాల్సి ఉందని గుర్తించారు.

త్వరలోనే జిల్లాకు స్టాకు..

ఒకటి రెండు రోజుల్లో జిల్లాకు రానున్న బతుకమ్మ చీరలను భద్రపరిచే పనిలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం ఉన్న గోదాముల్లో చీరలు భద్రపరచడం వీలు కాదని అనుకొంటున్నారు. ఎలుకల వల్ల సరుకు దెబ్బతింటుందనే ఉద్దేశంతో ప్రత్యేకంగా మరెక్కడైనా భద్రపరిచే అంశాన్ని పరిశీలిస్తున్నారు. సిద్దిపేట డివిజన్‌కు సంబంధించిన చీరలను బూర్గుపల్లి గోదాం, గజ్వేల్ ఏఎంసీ, హుస్నాబాద్‌లో ఏఎంసీల్లో ఎలుకలు, ఇతర కీటకాలు రాకుండా చర్యలు తీసుకొని భద్రపరచాలని జిల్లా అధికారులు పౌరసరఫరాల శాఖ అధికారుల్ని ఆదేశించారు.

చీరల పంపిణీకి కమిటీలు

అర్హులైన వారందరికి బతుకమ్మ చీరలను అందించేందుకు గ్రామ స్థాయి నుంచి కమిటీలు వేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లేదా వీఆర్వో, గ్రామ స్వశక్తి సంఘాల వీవోఏలు, డీలర్.. కమిటీ సభ్యులుగా ఉంటారు. పట్టణ ప్రాంతాల్లో వార్డులోని బిల్ కలెక్టర్, మహిళా సంఘం బాధ్యులు, నిత్యావసర వస్తువుల పంపిణీ డీలర్‌తో కమిటీ వేసి చీరలను పంపిణీ చేస్తారు. మండల స్థాయిలో తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి పర్యవేక్షిస్తారు. బతుకమ్మ పండుగకు 10 రోజుల ముందే వీటిని మహిళలకు అందిస్తారు.

అర్హులందరికీ చీరలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసే బతుకమ్మ చీరలను అర్హులందరికీ అందచేస్తాం. ఇందు కోసం ఆహార భద్రత కార్డుల ద్వారా వివరాలు సేకరించాం. 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకూ చీర అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒకటి రెండు రోజుల్లో జిల్లాకు స్టాకు రావచ్చు. వాటిని భద్రపరిచే పనిలో నిమగ్నమయ్యాం.

–వెంకటేశ్వర్లు, డీఎస్‌వో


డివైడర్‌ను ఢీకొని కారు బోల్తా

తప్పిన ప్రమాదం

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిల్లాపూర్ స్టేజ్‌వద్ద గల రాజీవ్‌రహదారి పైన బుధవారం ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొని కారు బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేటలో ఉంటున్న ప్రభాకర్‌రెడ్డి తన భార్య పూజితను డెలివరీ కోసం కరీంనగర్ ఆస్పత్రికి కారులో వెళుతుండగా ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ఘటనలో ప్రభాకర్‌రెడ్డితో పాటు ఆయన భార్య పూజిత, అత్తకు స్వల్పగాయాలు కాగా 108లో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. కడుపులో ఉన్న పాప సురక్షితంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారని 108 సిబ్బంది పేర్కొన్నారు.

మిషన్ భగీరథ పనుల్లో అపశ్రుతి

- గోడకూలి వాటర్‌మన్ మృతి
- పెద్ద మాసాన్‌పల్లిలో విషాదం



నర్సయ్య (ఫైల్)

తొగుట(దుబ్బాక): మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో జేసీబీ తొట్టి గోడకు తగలడంతో అది వాటర్ మెన్ పై కూలి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విశాద ఘటన మండలంలోని పెద్దమాసాన్‌పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత కటుంబం, గ్రామస్తుల కథనం మేరకు వివరాలు... గ్రామానికి చెందిన లింగారెడ్డిపల్లి (మెట్టు) నర్సయ్య (75) గ్రామంలో వాటర్ మెన్‌గా 15 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుంచి మెయిన్ రోడ్డు వరకు పైప్‌లైన్ వేసేందుకు జేసీబీ కాల్వ తీస్తుండగా నర్సయ్య ముందు నడుస్తూ డ్రైవర్‌కు సూచనలు చేస్తున్నాడు. కొద్ది దూరం వెళ్లాక ఆయన గోడ పక్కన నిలుచున్నాడు. కాల్వ తవ్వుతున్న క్రమంలో జేసీబీ తొట్టి గోడకు తగిలింది. దీంతో గోడ నర్సయ్యపై పడిపోయింది. వెంటనే గ్రామస్తులు నర్సయ్యను బయటకు తీసి కాపాడినప్పటికీ నర్సయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం నర్సయ్యను చికిత్స కోసం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ఆస్పత్రికి తరలిస్తుండగా నర్సయ్య మార్గమధ్యంలోనే మృతిచెందాడు. మృతుడికి భార్య బాలవ్వ, ముగ్గురు కుమార్తెలున్నారు. గ్రామస్తులతో ఆప్యాయతతో మెదిలే వాటర్‌మెన్ నర్సయ్య మరణంతో గ్రామంలో విశాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కటుంబాన్ని సర్పంచ్ రాజాగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్లారెడ్డి, ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



నర్సయ్య మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

బైక్ నుంచి రూ.లక్ష చోరీ

చేర్యాల(సిద్దిపేట): మోటార్ సైకిల్ నుంచి లక్ష రూపాయలు చోరీ అయిన ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు మండలం బైరాన్‌పల్లికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు చల్లా లక్ష్మారెడ్డి ఎస్‌బీఐ అంగడి బజారు శాఖలో తన ఖాతా నుంచి రూ.లక్ష డ్రా చేసుకుని వెళుతున్న క్రమంలో స్థానిక పాత బస్టాండ్ సమీపంలో మోటార్ సైకిల్ స్టాండ్ వేసి తెలిసినవారితో మాట్లాడాడు. తిరిగి వెళ్లేందుకు బైక్ తీయగా అందులో నుంచి డబ్బులు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. చోరీకి సంబంధించి లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పట్టపగలే బంగారం అపహరణ

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కుందనవానిపల్లి గ్రామంలో పట్టపగలే దొంగలు పడ్డారు. మీ బంగారానికి అంటుకున్న దుమ్ము, ధూలిని నీళ్లతో శుభ్రంగా కడుగుతామని గ్రామానికి చెందిన అన్నాడీ మల్లవ్వ ఇంట్లో గుర్తు తెలియని ఇద్దరు యువకులు చొరబడి ఐదు తులలా బంగారాన్ని ఎత్తుకెళ్లిన సంఘనట చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు గ్రామంలో సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో తిరిగితే తమకు సమాచారం అందించాలన్నారు.

పెచ్చులు ఊడిపడి విద్యార్థినులకు గాయాలు

కోహీర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘటన




గాయపడిన ఉజ్మా ఉన్నీసా, తైనియాత్

కోహీర్(జహీరాబాద్): తరగతి గది పైకప్పు పెచ్చులు పడి ముగ్గురు విద్యార్థినులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల కేంద్రమైన కోహీర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకొంది. మధ్యాహ్నం షిఫ్ట ప్రారంభమైన కొద్ది సేపటికే ఇంగ్లిషు మీడియం తొమ్మిదో తరగతి గది పైకప్పు పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడ్డాయి. తరగతిలో ఉపాధ్యాయుల రాకకోసం ఎదురు చూస్తున్న ఉజ్మా, తైనియత్, సానియాస్రాపై పెచ్చులు పడ్డాయి. ఉజ్మాకు తలపై, తైనియత్, సానియాస్రాల కాళ్లపై గాయాలయ్యాయి. వెంటనే విషయం తెలుకొన్న స్థానికులు గాయపడ్డ ముగ్గురు విద్యార్థినులను ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం విద్యార్థినులను ఇళ్లకు పంపించారు. తరగతి గదిలో పెచ్చులు ఊడిపడడం పట్ల విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెచ్చులు పడితే పెను ప్రమాదమే జరిగేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోహీర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 568 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గదులు శిథిలం కావడంతో గత సంవత్సరమే 6 తరగతి గదులను కూల్చివేసి కొత్తగా రెండతస్తులుగా 6 కొత్త తరగతి గదులను నిర్మిస్తున్నారు. దాదాపు అన్ని తరగతి గదులు శిథిలమైనప్పటికీ పాఠశాల పూర్తిగా మూత పడుతుందన్న ఉద్దేశంతో కొంత మెరుగ్గా ఉన్న తరగతి గదుల్లో పాఠశాలను కొనసాగిస్తున్నారు. పాఠశాలలో ఉన్న తెలుగు, ఉర్దు, ఇంగ్లిషు మీడియాలు కలిపి మొత్తం 15 తరగతులు ఉండగా ప్రస్తుతం పాఠశాలలో కేవలం 5 గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. గదుల కొరతలో పాఠశాలలో షిఫ్టింగ్ పద్ధతిలో తరగతులను నిర్వహిస్తున్నారు. ఉదయం ఉర్దు మీడియం మధ్యాహ్నం తెలుగు, ఇంగ్లీషు మీడియం తరగతులు బోధిస్తున్నారు. గదిలో పెచ్చులూడి పడి విద్యార్థినులు గాయపడడంతో వెంటనే తరగతి గదికి తాళం వేసి మూసేశారు. మిగతా తరగతి గదుల్లో కూర్చోవడానికి విద్యార్థులు భయపడుతున్నారు. వెంటనే ప్రత్యామ్నాయ వసతి సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరుతున్నారు.



పైకప్పు నుంచి ఊడిపడిన పెచ్చులు, కూలిన తరగతి గది పైకప్పు

హైదరాబాద్‌కు తరలిస్తున్న పశువుల పట్టివేత

నాచారం గోశాలకు తరలింపు

నర్సాపూర్: నర్సాపూర్ మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్న పశువులను పట్టుకుని వాహనాలను సీజ్ చేశామని వాటిని నాచారంలోని గోశాలకు తరలించినట్టు స్థానిక సీఐ తిరుపతిరాజు, ఎస్‌ఐ వెంకటరాజాగౌడ్ చెప్పారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేసినట్లు వారు చెప్పారు. వాహనాలలో తరలిస్తున్న పశువులను పట్టుకున్నామన్నారు. కాగా శివ్వంపేట నుంచి నర్సాపూర్ మీదుగా హైదరాబాద్‌కు డీసీఎం, ఆటోలలో పశువులను తరలిస్తుండగా పట్టుకున్నామని వారు చెప్పారు. కాగా దౌల్తాబాద్ నుంచి నర్సాపూర్ మీదుగా హైదరాబాద్‌కు, శ్రీకాకుళం నుంచి హైదరాబాద్‌కు డీసీఎం, ఆటోలలో తరలిస్తున్న పశువులను పట్టుకున్నామన్నారు. ఆయా వాహనాల్లో పట్టుకున్న 58 పశువులను నాచారంలోని గోశాలకు తరలించామని సీఐ,ఎస్‌ఐలు చెప్పారు. కాగా ఆటోలు డీసీఎంల డ్రైవర్లు ఎండీ అసద్, ప్రమోద్‌కుమార్, లక్ష్మన్‌గౌడ్, ఆంజనేయులుతో పాటు ఆయా వాహనాల యజమానులు యాదుల్, హుస్సేన్, జాని, ఉమర్‌లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. కాగా ఆయా వాహనాల డ్రైవర్లు అసద్, ప్రవీన్‌కుమార్, లక్ష్మన్‌గౌడ్, ఆంజనేయులులతో పాటు, వారి వాహనాలను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.



నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో పోలీసులు పట్టుకున్న పశువులు

రుక్మాపూర్ తండాలో పశువుల దొంగతనం

ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రుక్మాపూర్ తండాలో పశువులు దొంగతనం అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన నారాయణ ఈ నెల 19న తన ఎడ్లను బయట కొట్టంలో కట్టేసి ఇంట్లో పడుకున్నాడు. రాత్రి 3 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు బయట కట్టేసిన ఎడ్ల తాళ్లను కోసి తీసుకుపోయారు. నిద్రలోంచి మేలుకొన్న నారాయణ పశువుల వద్దకు రాగా అక్కడ పశువులు లేకపోగా తాళ్లు కోసేసి ఉన్నాయి. సమీప ప్రాంతంలో గాలిస్తుండగా ఒక ఎద్దు పరిగెత్తుకుంటూ వచ్చింది. దానిని అక్కడ కట్టేసి మిగతా రెండు ఎడ్ల కోసం వెతికినా లాభం లేకపోయిం ది. తండా సమీపం లో చెక్ డ్యాం వద్ద వాహనం గుర్తులు, పశువుల తాళ్లు కనిపి ంచాయి. పశువులను డీసీఎం లో ఎక్కించుకొని వెళ్లి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీన ఉదయం హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.



తాళ్లను చూపుతున్న బాధితుడు నారాయణ

పాముకాటుతో చిన్నారి మృతి

కంగ్టి(నారాయణఖేడ్): ఇంటి ఆవరణలో ఆడుతూ పాడుతు ఉల్లాసంగా ఉన్న సమయంలో ఒకేసారి విషాదం చోటు చేసుకుంది. పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే పాము కాటుకు గురై 5 ఏళ్ల చిన్నారి భాగ్యశ్రీ మృతి చెందిన సంఘటన అందరినీ కలచివేసింది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం బోర్గి గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటలకు చోటుచేసుకొంది. పాము కరిచినట్లు బాలిక ఇంట్లో తెలపడంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం కంగ్టి ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తల్లిదండ్రులు లక్ష్మీబాయి, ధోండిభారావు రోదిస్తూ తెలిపారు. ఇద్దరు కూతుళ్లలో రెండో సంతానమైన భాగ్యశ్రీ స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది.



మృతి చెందిన బాలిక

డ్రంకన్‌డ్రైవ్‌లో 11 మందికి జైలు

సంగారెడ్డి క్రైమ్: మద్యం సేవించి వాహనం నడిపిన 11 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లా వ్యాప్తంగా డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలలో భాగంగా మునిపల్లి, సంగారెడ్డి, రామచంద్రాపురం, ఇంద్రకరణ్, పటాన్‌చెరు పరిధిలో పట్టుబడ్డ 11మందికి సంగారెడ్డి జిల్లా పీడీఎం కోర్ట్ మెజిస్ట్రేట్ మహేష్నాథ్ ఒక్క రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు తెలిపారు.

పటాన్‌చెరులో 5 మందికి..

పటాన్‌చెరు టౌన్: డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడిన 5 మందికి జైలు శిక్ష విధించిన సంఘటన బుధవారం పటాన్‌చెరు పోలీసు స్టేషన్ పరిధిలో చొటు చేసుకుంది.ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ నాయుడు, ఎస్‌ఐ వెంకట్ రాజు తెలిపిన వివరాల మేరకు గత శుక్రవారం, ఆదివారం పటాన్‌చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో 5 మంది పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకున్న వారిలో ఇస్నాపూర్‌కు చెందిన రమేష్, రాజు ముత్తంగికి చెందిన గోపికృష్ణ, లక్డారం గ్రామానికి చెందిన యాదయ్య, ఇంద్రేశం గ్రామానికి చెందిన కోటేష్ ఉన్నారు. సంగారెడ్డి జిల్లా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహేశ్‌నాథ్ ఐదుగురికి ఒక రోజు జైలు శిక్షను విధించినట్లు పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

ఆకతాయికి కౌన్సెలింగ్

సిద్దిపేటఅర్బన్: పట్టణంలో ఖదర్‌పురాలో ఓ బాలిక వెంటపడి ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న ఓ యువకుడు బుధవారం షీటీమ్‌కు పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, పీసీలు రవి, రాజుల ఆధ్వర్యంలో యువకుడిని అదుపులోకి తీసుకొని ఏసీపీ నర్సింహారెడ్డి చేత యువకుడితో పాటు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎలాంటి వారైన మహిళల పట్ల ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
30.0°/20.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు: ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు– 5 ఖాళీ ఉన్నాం

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం– 200 ఖాళీ ఉన్నాం

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తుల రద్దీ సాధరణంగా ఉంది. ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), ఉ.4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).
ఆలయంలో గురువారం గదుల సమాచారం:
రూ.300 గదులు 77 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి, ఫోన్:95537 83488.



Padi-Panta



కొనలు తుంచితే కందిలో అధిక దిగుబడి

సంగారెడ్డి మండల వ్యవసాయాధికారి ప్రసాద్

సంగారెడ్డిరూరల్: కంది పంటలో అధిక దిగుబడి కోసం కొనలు తుంచి వేయాలని మండల వ్యవసాయాధికారి ఏవీజీకే ప్రసాద్ రైతులకు సూచించారు. సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో బుధవారం కంది మొక్కల కొనల తుంచే యంత్రం వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. కంది చెట్ల కొనలను సులువుగా తుంచేందుకు యంత్రాన్ని రైతులకు ఉచితంగా ఇస్తున్నామన్నారు. వినియోగించిన తర్వాత యంత్రాన్ని తిరిగి వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. కొనలు తుంచడం వల్ల పక్క నుంచి కొమ్మలు అధికంగా పుట్టుకొచ్చి పూత, కాత బాగా వస్తుందన్నారు. కంది పంట సాగులో రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి చీడ పీడల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, ఆత్మ ఏటీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.



యంత్రంపై అవగాహన కల్పిస్తున్న ప్రసాద్

సేంద్రియ విధానంలో ఆధునిక సాగు

రైతులకు అవగాహన కల్పించిన గృహవిజ్ఞాన శాస్త్రవేత్త భార్గవి




ఆధునిక వ్యవసాయాన్ని వివరిస్తున్న శాస్త్రవేత్త భార్గవి



కేవీకేలో కూరగాయల పంటను పరిశీలిస్తున్న రైతులు

జహీరాబాద్: సేంద్రియ విధానం, ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయంపై జహీరాబాద్ సమీపంలోని డీడీఎస్–కేవీకేలో రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం కేవీకేలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నుంచి వచ్చిన 100 మంది రైతులకు గృహవిజ్ఞాన శాస్త్రవేత్త జి.భార్గవి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కేవీకేలో నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాల గురించి తెలిపారు. సస్యరక్షణ విభాగం శాస్త్రవేత బి.శైలజ.. మెట్ట భూముల్లో సాగుపై అవలంభించాల్సిన విధానాలు తెలియజేశారు. చీడ పీడల నివారణ కోసం వాడాల్సిన కషాయాల గురించి తెలిపారు. కేవీకే ఫాం మేనేజర్ శ్రీకాంత్.. మెట్ట భూమిలో ఉండే తేమను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో చెప్పారు. మల్చింగ్ పద్ధతుల గురించి తెలియజేశారు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	138	158

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
సిద్దిపేట: 98665 53321
సిద్దిపేట రూరల్: 90109 09073
సిద్దిపేట అర్బన్: 99859 16666
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి 95055 07605



సిద్దిపేట జోన్: సిద్దిపేట పట్టణంలోని 28వ వార్డులో పైప్‌లైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

రేడియేషన్ ముప్పు

- యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన
- నివాసాల మధ్యే సెల్ టవర్లు
- అధికారులు, పాలకవర్గాల నిర్లక్ష్యం

సిద్దిపేటరూరల్:

నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్యే ఇష్టారీతిన సెల్ టవర్ల ఏర్పాటుతో చుట్టుపక్కల వారికి రేడియేషన్ ముప్పు తప్పడం లేదు. సెల్‌టవర్ల నుంచి వెలువడుతున్న రేడియేషన్‌తో ముప్పు పొంచిఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. భారీగా అద్దెలు చెల్లిస్తుండడంతో ఇళ్లపై సెల్‌టవర్ల ఏర్పాటుకు చేస్తే యజమానులు కూడా అంగీకరిస్తున్నారు.





సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సెల్‌టవర్లు

సెల్‌టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వం కొన్ని నిబంధనలు రూపొందించింది. టవర్‌ల ఏర్పాటుకు మొదట స్థలం ఎంపిక చేసుకున్న తర్వాత అగ్నిమాపక శాఖ అధికారి అనుమతి తీసుకోవాలి. దీంతో పాటు స్థానికుల అభిప్రాయాలు తీసుకోవాలి. పట్టణంలో అయితే పురపాలక, గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ అనుమతి పొందాలి. కానీ, అవి ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. 3జీ, 4జీ పేరుతో టవర్ల సామర్థ్యం పెరిగిన కొద్దీ రేడియేషన్ పెరుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సెల్ టవర్ల ఏర్పాటుతో కలిగే ఇబ్బందులపై ప్రభుత్వం గతంలో సర్వే చేయించిన ప్రభుత్వం 2008లో షరతులతో కూడిన నిబంధనలు విధిస్తూ జీఓ 183ను విడుదల చేయడంతో పాటు జనవాసాల మధ్య టవర్లు ఏర్పాటు చేయకూడదని చెప్పింది. అయినా నిబంధనలు బుట్టదాఖలవుతూనే ఉన్నాయి. జనవాసాల మధ్య టవర్లను నివారించడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారు.

జనావాసాల మధ్య ఉన్న టవర్ల నుంచి వెలువడే రేడియేషన్‌తో గర్భంలో ఉన్న శిశువు పిండంపై ప్రభావం పడి అంగవైకల్యం కలిగే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. థైరాయిడ్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్ భారిన పడే అవకాశాలూ లేకపోలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో సెల్‌టవర్ల వద్ద ఉపయోగించే జనరేటర్ల వాడకంతో ఇబ్బందులు కలుగుతున్నాయి.

వెంటనే పాలకవర్గాలు, అధికారులు స్పందించి జనావాసాల మధ్య సెల్ టవర్ల ఏర్పాటును నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.

రేడియేషన్‌తో ఆరోగ్య సమస్యలు



పట్టణంలో రోజురోజుకూ సెల్‌టవర్లు పెరుగుతున్నాయి. మా కాలనీలో ఇంటిపక్కనే సెల్ టవర్ ఉండడంతో రేడియేషన్ వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

–రాజిరెడ్డి, సిద్దిపేట

నిబంధనలు పాటించడం లేదు



సెల్‌టవర్ ఏర్పాటుకు ప్రభుత్వం విధించిన నిబంధనలు ఎవరూ పాటించడం లేదు. దీంతో జనావాసాల మధ్య, ఇళ్ల పైనే టవర్లు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలి.

–రమేశ్‌గౌడ్, సిద్దిపేట

న్యూస్ బాక్స్

ఆస్పత్రిలో సిబ్బందిని నియమించాలి



వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్

నంగునూరు(సిద్దిపేట): నంగునూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని సర్పంచ్ దేవులపల్లి యాదగిరి బుధవారం డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 50పడకల ఆస్పత్రిని అన్ని హంగులతో నిర్మించినా పూర్తిస్థాయిలో సిబ్బంది లేక సరైన చికిత్స అందడంలేదన్నారు. ఇటీవల పాము కాటుకు గురైన చిన్నారి, విషం సేమించిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకొనిరాగా సిబ్బంది లేక చికిత్స అందలేదని, దాంతో వారు మృతి చెందారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి 24గంటల వైద్యసేవలు అందించాలన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రాష్ట్రానికే ఆదర్శం

సిద్దిపేటజోన్:



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

అమృత్ పథకం కింద సిద్దిపేట మున్సిపాలిటీకి రూ. 122 కోట్లు మంజూరు చేసి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ విధానంతో సిద్దిపేటను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపే ప్రయోగం అభినందనీయమని పదో వార్డు కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృషితో నిధులు మంజూరయ్యాయన్నారు. మూడు దశల్లో రూ.380 కోట్లతో పట్టణాభివృద్ధికి మంత్రి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అభినందించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించడం లేదా?

- కబోదిలా వ్యవహరిస్తున్న ప్రతాప్‌రెడ్డి
- జెడ్పీ వైస్ చైర్మన్ సారయ్య



మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్

నంగునూరు(సిద్దిపేట): సీఎం కేసీఆర్‌కు అవార్డు రావడాన్ని జీర్ణించుకోలేని వంటేరు ప్రతాప్‌రెడ్డి కళ్లు లేని కబోదిలా మాట్లాడుతున్నారని జెడ్పీ వైస్‌చైర్మన్ రాగుల సారయ్య ఎద్దేవా చేశారు. రంగనాయకసాగర్ కుడికాలువ నిర్మాణం పనులను బుధవారం ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు కాలువల ద్వారా సాగు నీరందించేందుకు కృషిచేస్తుంటే ప్రతిపక్షాలు ప్రాజెక్ట్‌లను అడ్డుకుంటూ మొసలి కన్నీరు కారుస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం రైతులు అష్టకష్టాలు పడ్డా పట్టించుకోని నాయకులు ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రంగనాయక సాగర్ కుడి కాలువ పనులకు భూములిచ్చిన రైతులు డబ్బులు చేతికందకున్నా పనులకు సహకరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ నర్సింలుయాదవ్, నాయకులు నర్సింలు, కృష్ణ, శేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

'సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం'

చేర్యాల(సిద్దిపేట): ముస్లిం మహిళల జీవితాలకు భరోసా కల్పించేలా సుప్రీం కోర్టు ట్రిపుల్ తలాక్ విధానం చెల్లబోదంటూ తీర్పునివ్వడం హర్షణీయమని బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ జయలక్ష్మి అన్నారు. చేర్యాలలో ఆమె మాట్లాడుతూ ఈ తీర్పు ముస్లిం మహిళల సాధికారతకు తోడ్పడుతుందన్నారు. బీజేపీ మొదటి నుంచి తలాక్ విధానాన్ని వ్యతిరేకించిందని ఆమె అన్నారు.

లోకల్ వాయిస్

మట్టి గణపతులను పూజించాలి



చిన్నకోడూరు(సిద్దిపేట): వినాయక చవితి పండుగ రోజు మట్టి విగ్రహాలనే పూజించాలి. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి గణపతులకు పూజలు చేయాలి. యువజన సంఘాలు మట్టి ప్రతిమలనే ప్రతిష్ఠించాలి. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యత. రసాయనాలతో కూడిన రంగులు వాడడంతో పర్యావరణం దెబ్బతింటుంది.

–సుధాకర్, పెయింటర్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
ఎమ్. చంద్రారెడ్డి
9912220353

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ లెక్చరర్స్‌కు శిక్షణ: నీట్, జెఇఇ – మెయిన్స్ లెక్చరర్స్‌కు & ఐఐటి పౌండేషన్ టీచర్స్ & ప్రిన్స్‌పాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. బలరాం: 9885526890, facultypoint@gmail.com [H-691460]

■ Inter/Degree one sitting direct 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.ed/P.hd. Cont: 9966028640 [HA-529]

D.ED ADMISSIONS

■ D.Ed Seats are available in Management Quota (2017-2019) at Jharasangam. Qual. : Intermediate or it's equalent with 50% & Rank in DEECET-2017. Ph : 8985308929, 9440883309, 9491566206. [H-ZHB-868499]

Real Estate

HOUSE FOR SALE

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

Services

BUSINESS OFFER

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

Wanted

■ క్రొత్తగా ప్రారంభించిన జిల్లాలలో మండలాలవారీగా నందు మా SBCO 26 సం॥లోపు యువకులకు పర్మినెంట్ జాబ్స్ కలవు. Q:10th to డిగ్రీ, రూంఫ్రీ, నోఫీజ్. 9701372203 [S - 608603]

■ తెలంగాణలోకొత్తగా ఏర్పాటు అయిన జిల్లాలో మండలాల వారిగా పర్మినెంట్ జాబ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. అ: 10th, ఇంటర్, వ:28 సం.లోపు, రూంఫ్రీ, నో ఫీజు, 9705457876. [T-863187]

■ Job Vacancy in Newly opend company age : 18-28 (M), Qly : Inter, ITI, Dip, Degree, B.Tech, PG, Attractive Salary. Cont : 94944 85335 [B-0057]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధంలేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మెడికల్ కళాశాల సాధనకు రిలే దీక్షలు

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తానని ఇందులో భాగంగా వచ్చే నెల 10 నుంచి 20వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణం ఐబీ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత ఆరు నెలలుగా మెడికల్ కాలేజ్ ఏర్పాటు డిమాండ్‌తో ఉద్యమిస్తున్నామని, పది రోజుల క్రితం ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటే పోలీసులు అడ్డుకున్నారని ప్రజల నుంచి మెడికల్ కాలేజీ కావాలన్న డిమాండ్ ఉందని ఈ మేరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. ఆరోగ్యరీత్యా మెడికల్ కాలేజి ప్రతి పేదవాడికి ఉపయోగపడుతుందన్నారు. ఎమర్జెన్సీ కేసులు హైదారాబాద్ లోని గాంధీ ఉస్మానియా ఆస్పత్రికి వెళ్తున్న క్రమంలో ట్రాఫిక్ వద్ద ఎక్కువ సమయం పడుతోందని సంగారెడ్డిలో కాలేజీ ఏర్పాటు అయితే ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఎమర్జెన్సీ వైద్యం 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. సిద్దిపేటకు మెడికల్ కాలేజి తీసుకొని వెళ్తుంటే అసమర్థుల్లా చూస్తు ఉండిపోయి టీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించలేకపోయారన్నారు. 10 రోజులు జరిగే రిలే నిరాహార దీక్షల కార్యక్రమంలో బాగంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమం చేస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని స్థానిక ఎమ్మెల్యే సద్వినియోగం చేసుకొని ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు.



మాట్లాడుతున్న జగ్గారెడ్డి

కేంద్ర పథకాలను తప్పుదోవ పట్టిస్తున్న కేసీఆర్

బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

జోగిపేట (అందోలు): కేంద్ర ప్రభుత్వ పథకాలను తప్పుదోవ పట్టిస్తూ తన పథకాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచారం చేసుకుంటున్నాడని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి ఆరోపించారు. ప్రధానిగా నరేంద్రమోదీ బాధ్యతలు స్వీకరించినప్పుడే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ప్రకటించారని, అందులో భాగంగానే రాష్ట్రంలో 24 గంటల పాటు విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. రైతులకు ఇప్పటి వరకు సాయిల్ హెల్త్ కార్డులను అందించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం సరిగ్గా అమలు కాకుండా చూస్తున్నారన్నారు. రుణమాఫీకి సంబంధించి రైతులకు రావలసిన వడ్డీకి ప్రభుత్వం ఇంకా చెల్లించలేదన్నారు. 2019వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సెప్టెంబర్17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వ పరంగానే నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో ఎంఐఎం ఎన్నో ఆకృత్యాలకు పాల్పడుతోందని, అధికార పార్టీ వారి కొమ్ముకాస్తోందని ఆరోపించారు. త్రిబుల్ తలాఖ్‌కు సంబంధించి ఉన్నత న్యాయస్థానం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు ఆర్.ప్రభాకర్‌గౌడ్, అనంతరావు కులకర్ణి, నర్సింహారెడ్డి, శివకుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభాత్‌కుమార్, పట్టణ బీజేపీఅధ్యక్షుడు ఎర్రారం సతీష్, బీజేవైఎం అధ్యక్షుడు రవికిరణ్, నాయకులు మహేందర్‌రెడ్డి, జైపాల్, రవీందర్, జిల్లా కిసాన్‌మోర్చా నాయకులు వెల్డింగ్ మాణయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సంగారెడ్డిక్రైం: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంగారెడ్డిలో సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రాలలో సంక్షేమబోర్డు ద్వారా కార్మికులకు నెలకు రూ 1000 పింఛన్ ఇస్తున్నారన్నారు. అదేవిధంగా వారి పిల్లలకు కూడా ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాల వరకు చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే మన రాష్ట్రంలో కూడా కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా భవన కార్మికులకు సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాబుమియా, లక్ష్మీ,ఈశ్వరమ్మ, ఆనంద్, అంబికా, మాణెమ్మ, జయప్ప, వజీర్‌బేగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్

సామూహిక సెలవుకు టీపీయూఎస్ సంపూర్ణ మద్దతు

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్ఈఏ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు సంపూర్ణ మద్ధతును ప్రకటిస్తున్నట్లు టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ తెలిపారు. సంగారెడ్డిలో గల టీపీయూఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా సబ్‌కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ ఎవరు పోరాడినా వారికి టీపీయూఎస్ సంపూర్ణ మద్ధతు తెలుపుతుందన్నారు. తమ సంఘం కూడా నిరంతరం సీపీఎస్ రద్దు గురించి పోరాటం చేస్తామన్నారు.జిల్లా ప్రధానకార్యదర్శి భాస్కర్‌దేశ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ పథకంలో ఉండి చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ, కనీసం వారిని ఆదుకునే దిక్కులేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర కార్యదర్శి దత్తాత్రి మాట్లాడుతూ వెంటనే సీపీఎస్ విధానాన్నిరద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, మహేందర్, మల్లప్ప, రవి, కార్యదర్శులు రమేష్, ఓంకారస్వామి, శ్రీనివాస్, సురేష్, డివిజన్ కార్యదర్శులు బస్వరాజ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్

గొర్రెలకు పోస్టుమార్టం

జహీరాబాద్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు చనిపోతుండడంతో సంగారెడ్డి పశువైద్య నిర్ధారణ నిపుణుడు డాక్టర్ కోటినాగు బుధవారం మొగుడంపల్లి మండలంలోని గౌటిగార్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. మంగళవారం చనిపోయిన ఓ గొర్రెకు పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గొర్రెకాపరులతో సమావేశమై గొర్రెలకు సోకే వ్యాధులు నివారణ మార్గాల గురించి వివరించారు. గొర్రెలకు నట్టల మందు, పీపీఆర్ వాక్సిన్ ఇచ్చినా కొన్ని చనిపోతున్నాయని, పోస్టుమార్టం రిపోర్టు ద్వారా తెలుస్తోందన్నారు. పోస్టుమార్టం ద్వారా సేకరించిన నమూనాలను హైదరాబాద్‌లోని లేబరేటరీకి పంపుతామన్నారు. రిపోర్టు ఆధారంగా గొర్రెలను చికిత్స నిర్వహిస్తామన్నారు. ఆయనతో పాటు మొగుడంపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ పాండ్యన్ ఉన్నారు.



చనిపోయిన గొర్రెకు పోస్టుమార్టం నిర్వహిస్తున్న దృశ్యం

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య

సంగారెడ్డిక్రైం: ఆల్‌కబీర్ పరిశ్రమలో అక్రమంగా తొలగించిన యూనియన్ ప్రధాన కార్యదర్శి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముకుంద్‌రెడ్డిలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలనీ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుందరయ్యభవన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆల్‌కబీర్ యాజమాన్యం మొండి వైఖరిపై జిల్లా అంతటా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పరిశ్రమ యాజమాన్యం ఇద్దరు కార్మికులను తొలగించిందన్నారు. గుర్తింపు పొందిన యూనియన్ నాయకులను తొలగించడం దుర్మార్గమన్నారు. గత 2 సంవత్సరాల క్రితమే వేతన ఒప్పందం జరిగిందనీ, అప్పటి నుంచి ఏరియర్స్‌ను, గత ఏప్రిల్ నుంచి డీఏ, 2 సంవత్సరాల నుండి బోనస్‌లను కూడా చెల్లించలేదన్నారు.బూట్లు, యూనిఫాం తదితర సమస్యలపై కార్మిక నాయకులు ప్రశ్నించినందుకు విధుల్లోంచి తొలగించడం అన్యాయమన్నారు. యాజమాన్యం మొండి వైఖరి వీడాలనీ, లేని పక్షంలో ఆందోళన చేస్తామనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సమ్మె సదస్సును జయప్రదం చేయండి

సెప్టెంబర్ 19న జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మె జయప్రదం చేయడానికి గురువారం సంగారెడ్డిలోని కేవల్‌కిషన్ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న సదస్సును జయప్రదం చేయాలనీ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కాల పరిమితి ముగిసిన 65 రకాల జీఓలను వెంటనే సవరించాలనీ, కనీస వేతనంగా రూ 18 వేలు చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, యూనిఫాం, ప్రమాద బీమా రూ 20 లక్షలు చెల్లించాలనీ, సెలవులు, తదితర చట్ట హక్కులు సాధించేందుకు సెప్టెంబర్ 19న జరిగే సమ్మెను జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలడుగు భాస్కర్ హాజరవుతున్నారన్నారు.

కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.


> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన



జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు



ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

	పరీక్షలు చేయించుకున్న గర్భిణులు	మొత్తం ప్రసవాలు	అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు
ఆదిలాబాద్	1,582	1,121	1,010
కరీంనగర్	831	952	873
ఖమ్మం	1,489	1,251	1,193
మహబూబ్‌నగర్	3,031	2,251	1,909
మెదక్	1,564	817	769
నల్లగొండ	1,929	1,335	1237
నిజామాబాద్	4,365	1,990	1,800
రంగారెడ్డి	3,744	1,158	1,045
వరంగల్ అర్బన్	1,918	2,839	2,806

నాలుగు విడతలుగా నగదు..


గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.

- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.


వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు



జీఎస్టీలోకి మారలేదా ?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు



వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.

2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

డివిజన్	మొత్తం డీలర్లు	ఐడీలు జారీ	జీఎస్‌టీగా మారిన డీలర్లు
అబిడ్స్	12,016	11,524	10,549
ఆదిలాబాద్	9,660	9,567	9,048
బేగంపేట	10,278	10,132	9,433
చార్మినార్	16,766	16,282	15,311
హైదరాబాద్ రూరల్	29,241	28,129	25,637
కరీంనగర్	15,704	15,402	14,363
నల్లగొండ	18,798	18,530	17,533
నిజామాబాద్	17,367	16,766	15,515
పంజగుట్ట	13,647	13,332	12,078
సరూర్‌నగర్	29,039	28,550	25,695
సికింద్రాబాద్	18,290	17,932	16,096
వరంగల్	27,761	26,782	24,153
మొత్తం	2,18,567	2,12,928	1,95,411



మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో చిన్నారులకు అవగాహన కలిగిస్తున్న సిబ్బంది

దివ్యాంగ చిన్నారులకు ప్రభుత్వ పునరావాస కేంద్రాలు తోడ్పాటు అందిస్తున్నాయి. పుట్టుకతోనే బుద్ధిమాంద్యం, చెవిటి, మూగ, నడవలేని స్థితిలో ఉన్న చిన్నారులకు ఈ సెంటర్లు చేయూతగా నిలుస్తున్నాయి. మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్, కౌడిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కేంద్రాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

- దివ్యాంగ చిన్నారులకు ప్రభుత్వం చేయూత
- మెదక్ జిల్లాలో 3 పునరావాస కేంద్రాల్లో చికిత్స పొందుతున్న 345 మంది
- బొమ్మలు, ఆటవస్తువులతో అవగాహన.. కన్నబిడ్డల్లా ఆదరిస్తున్న సిబ్బంది





దివ్యమంత్రం

మెదక్‌రూరల్:

జిల్లాలో మెదక్, నర్సాపూర్, కౌడిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మానసిక వికలాంగుల పునరావాస కేంద్రాలకు మొత్తం 345 మంది చిన్నారులు వస్తుంటారు. 0 నుంచి 15 సంవత్సరాల లోపు దివ్యాంగులు ప్రతిరోజు 50 నుంచి 80 మంది ఆయా సెంటర్లలో చికిత్సలు పొందుతున్నారు. వీరిలో చెవిటి, మూగ, బుద్ధిమాంద్యం, పోలియో బాధితులు ఉన్నారు. ఈ కేంద్రాల్లో చిన్నారుల బాధ్యతలు చూసుకోవడానికి సీసీ(కమ్యూనిటీ కో–ఆర్డినేటర్), ఆక్టివిస్ట్, సీఆర్పీ, ఆయా ఉన్నారు. అదేవిధంగా ప్రతి నెల రెండుసార్లు ఒక్కో కేంద్రానికి ఒక ఫిజియో థెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేషన్ అధికారి సందర్శిస్తుంటారు.

పిల్లల్లో మార్పులు

పుట్టుకతో మాట్లాడ లేని వారు, నడవలేని వారు, అవగాహన లేని వారు ఈ కేంద్రాల్లో చికిత్సలు పొందుతున్న తర్వాత మార్పులు కనిపిస్తున్నాయని సిబ్బంది చెబుతున్నారు. దివ్యాంగ చిన్నారులను ఆయా కేంద్రాలకు తీసుకురావాలంటే వారి తల్లిదండ్రులు పనులు మానుకోవాల్సిందే. కానీ, తమ బిడ్డలను సిబ్బంది అక్కున చేర్చుకుంటుండటంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా తమ పిల్లలు బాగుపడుతారనే నమ్మకం వారిలో కలుగుతోంది. ప్రతి రోజు ఉదయం ఈ కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చి.. వెళ్తుంటారు. బుద్ధిమాంద్యం ఉన్న పిల్లలకు బొమ్మలు, చార్ట్‌లు చూపిస్తూ అవగాహన కల్పిస్తున్నారు సిబ్బంది. ఏ మాత్రం అవగాహన లేని పిల్లలకు పెదాల కదలిక ద్వారా ఆకలి, దాహం, కాలకృత్యాలపై అవగాహన పెంపొందదిస్తున్నారు. నడవలేని చిన్నారులకు ఫిజియోథెరపీ, వ్యాయమాలు చేయిస్తూ.. ఆటవస్తువులతో ఆడిస్తున్నారు.

ఓర్పుతో సేవలు

సొంతవాళ్లే భారంగా భావిస్తున్న తరుణంలో ఈ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఓర్పుతో దివ్యాంగ చిన్నారులకు సకల సేవలు చేస్తున్నారు. తల్లిదండ్రులపైనే ఆధారపడిన పిల్లలు వారంతట వారే పనులు చేసుకునేలా తర్ఫీదు ఇస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల నుంచి పిల్లలను తీసుకొచ్చేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటుచేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి కేంద్రంలో సుమారు రూ.4.50 లక్షలతో పరికరాలు, ఆటవస్తువులు, బొమ్మలు, చార్ట్‌లు, ఎల్‌ఈడీ టీవీలు, వ్యాయామ పరికరాలను అందించింది. ప్రతి 15 రోజులకు జరిగే మనోప్రగతి సమావేశానికి హాజరయ్యేవారికి సిబ్బంది భోజనాలు ఏర్పాటుచేస్తున్నారు.

మధ్యాహ్న భోజనం కోసం వినతి

మానసిక వికలాంగుల పునరావాస కేంద్రాలకు వచ్చే తమ పిల్లలకు ప్రతిరోజు భోజనం లేక అవస్థలు పడుతున్నారని వారి తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తరహాలో తమ పిల్లలకు భోజన వసతి కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరుతున్నారు. మెదక్ కేంద్రంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరగడంతో కొన్ని పరికరాలు, సామగ్రి కాలిపోయాయని, వాటిని తక్షణమే ప్రభుత్వం సమకూర్చాలని తెలిపారు.










మెదక్‌లోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో చిన్నారులకు శిక్షణ

మనవరాలు నడుస్తోంది



నా మనవరాలు తన్విశ్రీకి నాలుగేళ్లు. పుటుకతోనే వికలాంగురాలు. నడవడం, మాట్లాడటం రాదు. ఆకలవుతుందని చెప్పే పరిస్థితి కూడా లేదు. తన్విశ్రీ పరిస్థితి చూసి రోజు నా కొడుకు, కోడలు కుమిలిపోయేవారు. కొద్ది రోజులుగా ఇక్కడికి తీసుకొస్తున్నా. కొద్దికొద్దిగా నడుస్తోంది. సైగలతో ఆకలి, దాహం వేస్తుందని చెబుతోంది. – పాపమ్మ, ఔరంగాబాద్, మెదక్

బాగవుతుందని నమ్మకం..




నా కొడుకు రాకేశ్‌కు తొమ్మిదేళ్లు. చిన్నప్పుడే నరాల బలహీనతతో ఫిట్స్ వచ్చి కాళ్లు, చేతులు పడిపోయాయి. ఆస్పత్రిలో చూపించడానికి దాదాపు రూ.4 లక్షలకు పైగా ఖర్చు అయ్యింది. అయినా, మంచిగ కాలే. ఇక్కడ ఫిజియోథెరపీ చేస్తున్నా. మంచిగ అనిపిస్తుంది. క్యాలిఫర్ షూస్ ప్రపోజల్ పెట్టినట్టు సిబ్బంది చెప్పారు. – సంగప్ప, ముద్దాపూర్, పాపన్నపేట

బొమ్మల ద్వారా అవగాహన

బుద్ధిమాంద్యం పిల్లలకు బొమ్మలు, రంగులు, కూరగాయలు, వాచ్ తదితర వస్తువులు చూపిస్తూ అవగాహన పెంచుతున్నాం. అలాంటి పిల్లలకు చాలా వరకు ఏమీ తెలియదు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మూడు సెంటర్లకు తిరుగుతూ ఉంటాం. పిల్లలతో ఎప్పుడు ఎలా ఉండాలో.. వారికి కావాల్సినవి ఎలా అందించాలో? అనే విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం.
– సుభాశ్, స్పెషల్ ఎడ్యుకేషన్ అధికారి

వ్యాయామంతో మార్పు




పిల్లలకు ఫిజియోథెరపీ చికిత్సల ద్వారా కొంత మార్పు వచ్చింది. ఎలాంటి వ్యాయామాలు చేయిస్తే పిల్లల అవయవాల్లో మార్పులు వస్తాయో వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతిరోజు వాటిని పాటిస్తే పిల్లలు కొంత మెరుగవుతారు. మెదక్ జిల్లాలో ఉన్న మూడు కేంద్రాల్లో పర్యటిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నాం. – అన్నారావు, ఫిజియోథెరపిస్ట్

ఓర్పుతో నేర్పించాలి



ఈ కేంద్రానికి వచ్చే పిల్లలకు ఎంతో ఓర్పుతో అవగాహన కల్పించాలి. ఇక్కడికి వచ్చినప్పుడు పిల్లలకు ఏ విషయం పైనా అవగాహన ఉండదు. అన్ని పనులు హాల్‌లోనే కానిస్తుంటారు. వాళ్లను చూస్తుంటే బాధ కలుగుతుంటుంది. బొమ్మలు, రంగులు, చార్ట్‌లు, ఇతర వస్తువులు చూపిస్తూ అవగాహన కల్పిస్తుంటాం.
– స్వప్న, యాక్టివిస్ట్, మెదక్

పిల్లలకు భోజన వసతి లేక ఇబ్బందులు



భోజన వసతి లేక ప్రతిరోజు ఇక్కడకు వచ్చే చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న మాదిరిగానే ఇక్కడి వారికి భోజనం అందిస్తే బాగుంటుంది.
– ఇందిరా, ఏపీఎం, మెదక్

ఉపాధి 'కార్న్'ర్



తోపుడు బండిపై స్వీట్ కార్న్ అమ్మకాలు

ఓ వైపు చిరుజల్లులు.. మరోవైపు చల్లటి వాతావరణం.. వేడివేడిగా ఏమైనా తింటే బాగుంటుందని ప్రతిఒక్కరూ అనుకుంటారు. ఇంకేముంది అందరి దృష్టి మొక్కజొన్న కంకుల పైనే! నిప్పులపై కాలుతుండగా వస్తున్న సువాసన.. అందరిని నోరూరించేలా చేస్తున్నాయి. అంతేకాకుండా ఉడకబెట్టిన స్వీట్ కార్న్‌ల టేస్ట్ చెప్పనక్కర్లేదు. ఈనేపథ్యంలో పట్టణంలోని స్వీట్ కార్న్ కేంద్రాల వద్ద జనం భారీగా కనిపిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి స్వీట్ కార్న్ అమ్మకాలతో చాలా మంది ఉపాధి పొందుతున్నారు.

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు పట్టణ, మండల ప్రజలు స్వీట్ కార్న్ తినడానికి అమితంగా ఇష్టపడుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పటాన్‌చెరు పట్టణంలో నివాసం ఉంటున్న సుమారు 40 మంది ఉదయం 8 గంటలకు మార్కెట్ రోడ్డు, ఎంజీ రోడ్డు వద్దకు చేరుకుని.. సాయంత్రం 6 గంటల వరకు స్వీట్‌కార్న్ విక్రయిస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఉడకబెట్టిన మొక్కజొన్న కంకులు, కాల్చి అమ్మేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

స్వీట్‌కార్న్‌కు మసాలా

మొక్కజొన్న కండెలు విక్రయిస్తూ జీవనోపాధి పొందేవారు రోజురోజుకు పెరుగుతున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోనే సుమారు 40 మంది వరకు విక్రేతలున్నారు. స్వీట్‌కార్న్‌కు నిమ్మరసం, మిరపపొడి రాస్తుండటంతో రుచి బాగుంటుందని వినియోగదారులు చెబుతున్నారు. ఒక్కో మొక్కజొన్న కంకి రూ.10 నుంచి రూ.15 ఉంటుంది. ఇలా రోజుకు విక్రేతలు ఒక్కొక్కరు రూ.100 నుంచి రూ.150 వరకు ఆర్జిస్తున్నారు.

ఆరోగ్యానికి మంచిది

మొక్కజొన్న పీచు పదార్థం కావడంతో సులువుగా జీర్ణం అవుతుంది. అంతేకాకుండా మొక్కజొన్నలో విటమిన్‌లు పుష్కలంగా ఉంటాయి. ఈక్రమంలో ఆరోగ్యం కోసం.. చల్లని వాతారణాన్ని ఎంజాయ్ చేసేందుకు ప్రజలు స్వీట్‌కార్న్ తినేందుకు ఇష్టపడుతున్నారు.

గ్రీన్ సిటీ.. సిద్దిపేట



రహదారికి ఇరువైపులా పచ్చని చెట్లు

సిద్దిపేటజోన్: సిద్దిపేట పట్టణం పచ్చని పరదా కప్పుకుంటోంది. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు నేడు చెట్లుగా మారాయి. పట్టణ సరిహద్దులోని హైదరాబాద్, కరీంనగర్, మెదక్ ప్రధాన రహదారులకు ఇరువైపులా పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. వర్షాకాలం కావడంతో రంగురంగుల పూల మొక్కలు కనువిందు చేస్తున్నాయి.



పట్టణంలోకి స్వాగతం పలుకుతున్న పచ్చని చెట్లు

మన హాస్టల్.. మన కూరగాయలు

పచ్చదనానికి చిరునామా తిగుల్ ఎస్సీ వసతిగృహం



ఎస్సీ హాస్టల్‌కు స్వాగతం పలుకుతున్న అశోక చెట్లు

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ గ్రామంలోని ఎస్సీ, బీసీ బాలుర వసతి గృహాలు ఉన్నాయి. ఎస్సీ హాస్టలోని మొత్తం 70 మంది విద్యార్థులు ఉంటున్నారు. మూడు దశాబ్దాలుగా ఈ హాస్టల్ కొనసాగుతోంది. 20 ఏళ్ల క్రితం సొంత భవనం నిర్మించారు. హాస్టల్ ఆవరణతో విద్యార్థులు మొక్కలు పెంచుతున్నారు. ఈక్రమంలో హరితహారం మూడు విడతల్లో మొత్తం 140 మొక్కలను నాటారు. ప్రతి మొక్కను ఒక్కో విద్యార్థి దత్తత తీసుకున్నారు. పూలు, పండ్ల మొక్కలు సైతం పెంచుతున్నారు.

ఖాళీ స్థలంలో కూరగాయల సాగు

హాస్టల్ ఆవరణలోని ఖాళీ స్థలంలోని 'మన హాస్టల్.. మన కూరగాయలు' పద్ధతిన కూరగాయలు సాగు చేస్తున్నారు. విద్యార్థులు వినియోగించిన నీళ్లను మొక్కలను పారిస్తున్నారు. రెండేళ్ల క్రితం బెండ, వంకాయ, చిక్కుడు, టమాట, ఆకుకూరలు పండించేవారు. ఈసారి పుంటికూర, పాలకూర, చుక్క కూర సాగు చేశారు. కూరగాయలను విద్యార్థుల భోజనానికి వినియోగిస్తున్నారు.

వసతిగృహాలంటే ముందుగా సమస్యలే గుర్తుకు వస్తాయి. నీళ్లు, మరుగుదొడ్లు, మూత్రశాలల ఇబ్బందులు.. కనిపించని మెనూ.. ఇలా అన్నీ ఇబ్బందులే. అయితే, ఇందుకు విరుద్ధంగా.. పచ్చదనానికి చిరునామాగా.. మండలంలోని తిగుల్ బాలుర ఎస్సీ వసతి గృహం నిలుస్తోంది. హాస్టల్‌కు వచ్చే వారికి అశోక చెట్లు స్వాగతం పలుకుతాయి. వివిధ రకాల కూరగాయల మొక్కలు దర్శనమిస్తాయి.

ఆదర్శ హాస్టల్‌గా తీర్చిదిద్దుతాం



తిగుల్ ఎస్సీ హాస్టల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. హాస్టల్ ఆవరణలోని పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటాం. అలాగే హరితహారంలో భాగంగా 140 మొక్కలు నాటాం. అంతేకాకుండా విద్యార్థులు చదువులో రాణించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. – రాజేశం, వార్డెన్



హాస్టల్ ఆవరణలో పూల మొక్కలు

విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి

జేసీకి బీజేపీ వినతి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మెదక్‌జోన్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు బుధవారం జేసికి సురేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంచరణ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం విమో చన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడంతో తెలంగాణ ప్రజల మనోభావాలు తింటున్నాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం విమోచన ది నాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కటికె శ్రీనివాస్, అంగడిపేట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు పాపగారి రమేష్‌గౌడ్, బి.సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులు మస్కూరి బాల్‌రాజ్, పట్టణాధ్యక్షుడు గోదాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ప్రతిభా పురస్కారాలకు సిద్ధార్థ్ కళాశాల విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ జాతీయ ప్రతిభా పురస్కారాలకు సిద్ధార్థ్ కళాశాలకు చెందిన 21మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు దీపిక, దివ్యబాల, సాయిప్రియ, నాగదివ్య, శ్రేయ, స్వాతి, సుష్మ, రాజు, ప్రవళిక, నవీన్‌కుమార్, తబస్సుమ్‌సుల్తానా, సుధా, అంజుమ్, శ్వేత, శిరీషా, మౌనిక, సంధ్య, శ్వేత, వందన, డెబోరా, మల్లేశం ఎంపికై నట్లు తెలిపారు. వీరికి డిగ్రీలో మూడేళ్లపాటు రూ.10వేల చొప్పున, పీజీలో రెండేళ్లపాటు రూ.20వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందుతాయని తెలిపారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌చౌదరి, అధ్యాపక బృందం అభినందించారు.

అటవీ అధికారులకు కొండచిలువ అప్పగింత

కౌడిపల్లి(నర్సాపూర్): పాఠశాల సమీపంలోని పొలంవద్ద కనిపించిన కొండచిలువను గిరిజలు అటవీశాఖ అధికారులకు అప్పగించారు. బుధవారం కౌడిపల్లి బతుకమ్మతండా ప్రాథమిక పాఠశాలకు ఎస్‌ఎంసీ చైర్మన్ దేవాసోత్ పాండు మంచినీరు పెట్టేం దుకు వెళ్లాడు. పాఠశాలకు మంచినీరు తెస్తుండగా సమీపంలోని పొలం పక్కన కొండచిలువ కనిపించడంతో విద్యార్థులు భయపడతారని దాన్ని సంచిలో వేసుకుని వచ్చి అటవీశాఖ అధికారులకు అప్పగించారు. సెక్షన్ అధికారి గీత, బీట్ అధికారి రాములు కొండచిలువను స్వాధీనం చేసుకుని స్థానిక అడవిలో వదిలేశారు. కొండచిలువ 6ఫీట్లకు పైగా పొడవు ఉంది.



కొండచిలువ పొడవును చూపుతున్న పాండు

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించండి: ఆర్డీఓ

టేక్మాల్(మెదక్): ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు వివరించాలని మెదక్ ఆర్డీఓ నగేష్ సూచించారు. మండల కేంద్రమైన టేక్మాల్ ఎంపీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికీ మరుగుదొడ్డి కట్టుకొని పారిశుద్ధ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. మరుదొడ్డి కట్టుకుంటేనే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు. రైతుల పొలాల వద్ద, బీడు భూముల్లో, పాఠశాలల వద్ద, ఇళ్ల వద్ద, రోడ్ల వెంబడి ఎక్కడా ఖాళీ స్థలాలు ఉన్నా మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. మరుగుదొడ్లు కట్టించాల్సిన పూర్తి బాధ్యత సర్పంచ్‌లు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో ఎంపీడీఓ విష్ణువర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కుమార్, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ ముఖ్తార్, వైస్‌ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు సలీం, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు సిద్దయ్య, సంధ్యారాణి, మల్లయ్య, పార్వతి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, బీరప్ప, పౌలు, నర్సింలు, సంగీత, ఏపీఓ సుధాకర్, పీఆర్‌ఏఈ కృష్ణ, ఏపీఎం నాగరాజు, ఏఈఓ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే ముదిరాజ్‌ల అభివృద్ధి

- ముదిరాజ్‌లను బీసీ‘డి’ నుంచి ‘ఏ’లో చేర్చాలి
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణారావ్ ముదిరాజ్

కౌడిపల్లి(నర్సాపూర్)

రాజ్యాధికారంతోనే ముదిరాజ్‌ల అభివృద్ధి సాధ్యమని ఐక్యంగా ఉండాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణారావ్ తెలిపారు. బుధవారం కౌడిపల్లిలో ముదిరాజ్ సంఘం స్థాయి విస్త ృతస్థాయి సమావేశం సింహగర్జన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలశాఖ అధ్యక్షుడు మాటూరి శాఖయ్య అధ్యక్షతన జరగగా రాష్ట్ర నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్టారావ్ మాట్లాడుతూ రాజ్యాధికారంతోనే ముదిరాజ్‌ల అభివృద్ధి సాధ్యమన్నారు. అధికారం చేతుల్లోఉంటేనే న్యాయం జరుగుతుందన్నారు. ఏ ప్రభుత్వమూ ముదిరాజ్‌లకు న్యాయం చేయలేదన్నారు. ముదిరాజ్‌లు బీసీ డి నుండి బీసీ ఏలో మారిస్తేనే ఉద్యోగాలు వస్తాయన్నారు. దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషివల్ల బీసీ డి నుంచి ముదిరాజ్‌లు బీసీ ఏలో చేర్చడం జరిగిందన్నారు. కొన్ని సంఘాలవల్ల కోర్టులో విచారణ జరుగుతోందన్నారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పక్షాన సుప్రీంకోర్టులో రిజర్వేషన్‌ల కోసం కృషిచేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా విద్యాపరంగా వెనుకబాటుతో సమస్య ఉందన్నారు. అనంతరం తాలూకా అధ్యక్షుడు దిగంబర్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఎన్నికల్లో నిలబడితే పార్టీలతో సంబంధం లేకుండా గెలిపించుకోవాలన్నారు.



ముదిరాజ్ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారావు



సమావేశానికి హాజరైన ముదిరాజ్‌లు

భారీ ర్యాలీ

ముదిరాజ్ సంఘం సమావేశం సందర్భంగా స్థానిక మల్లన్న గుడి నుంచి ఫంక్షన్ హాల్‌వరకు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ముదిరాజ్‌లు భారీగా తరలివచ్చారు. దీంతోపాటు కాసాని కళాబృందం ఆటపాటలతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నయ్య, శ్రీనివాస్, మత్స్యసహకార సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, సర్పంచ్‌లు రమణరావ్, బెస్త లక్ష్మన్, శ్యామల శివరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల దేవి, నాయకులు మల్లేశం, వీరయ్య, అంజయ్య, నరహరి, కొట్టాల నరహరి, ఎ రాములు, లక్ష్మన్, చింతల రాములు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి

ఏఎంసీ చైర్మన్ అకిరెడ్డి కృష్ణారెడ్డి

మెదక్‌జోన్: మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ అకిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. అనంతరం చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో గల ఉల్లిగడ్డల గోదాములు తొలగించిన స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికై తీర్మానం చేసినట్లు తెలిపారు. అలాగే కొల్చారం మండల కేంద్రంలో నాబార్డు నిధులతో నిర్మించిన గోదాములకు దారికోసం స్థల సేకరణ, మార్కెట్ కమిటీ నిధులతో మేజర్ గ్రామపంచాయతీల్లో రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ఆరబెట్టేందుకు నిర్మాణాలు, వెల్దుర్తి, హవేళిఘణాపూర్ మండల కేంద్రాల్లో నాబార్డు నిధులతో గోదాముల నిర్మాణం చేపట్టేందుకు తీర్మానాలు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ యార్డ్ లో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కృష్ణాగౌడ్, డైరెక్టర్లు శంకర్, రాజాగౌడ్, బిక్షపతిరెడ్డి, సీతారామయ్య, లావణ్య, దుర్గేష్, డీఎంఓ చౌదరిరెడ్డి, సెక్రెటరి మల్లేశం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ అకిరెడ్డి కృష్ణారెడ్డి

రైతులకు నష్టం జరగకుండా చూడాలి

నర్సాపూర్: కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భూములు ఇస్తున్న రైతులకు నష్టం జరుగకుండా ధరలను నిర్ణయించి చెల్లించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం కోసం భూముల సేకరించేందుకు అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసిన సమయంలో నిర్ణయించిన ధరను కాకుండా ధరలు తగ్గించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసిందని ఆయన చెప్పారు. రైతులకు నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లాకలెక్టర్ భారతి హోళికేరిని కోరారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- కొల్చారం జూనియర్ కళాశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి తెలిపారు. బుధవారం కొల్చారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఈ సంవత్సరం జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరానికి సంబంధించి బీపీసీ, ఎంపీసీ ఇంగ్లిష్ మీడియం తరగతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా అన్ని కళాశాలలు, వసతిగృహాల్లోకి నేరుగా నీటి పైప్‌లైన్ ఏర్పాటు చేసి తాగునీటికి అవసరమైన నీటిని పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వరిగుంతం గ్రామానికి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయాలి

కొల్చారం జూనియర్ కళాశాలకు వచ్చిన ఎమ్మెల్యేను కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన రైతులు కలిశారు. గ్రామంలో సాగుకు నీటి వనరులు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మంజీర నది నుంచి ఎత్తిపోతల నిర్మాణం చేపట్టి సాగు భూమికి నీటిని అందించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, తహసీల్దార్ రమేష్, గ్రామ సర్పంచ్ కమలాబాయి, మెదక్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లు రాజాగౌడ్, దుర్గేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాదాగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గౌరీశంకర్, వై.మల్లారెడ్డి, గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

445వ రోజుకు చేరిన వేములఘాట్ దీక్షలు


23డీబీకే45-వేములఘాట్‌లో దీక్షలు

తొగుట(దుబ్బాక): 14 గ్రామాల ప్రజల జీవితాలను కనుమరుగు చేసే కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్‌ను నిర్మించొద్దంటూ వేముల ఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు 445వ రోజుకు చేరాయి. బుధవారం దీక్షలో కె.పోశయ్య, గాండ్ల శ్రీశైలం, వై.బాలయ్య, టీ.మల్లయ్య, ఎన్.రామయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించి గ్రామాలు ముంపునకు గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పరిహారం చెల్లించాలని ఆందోళన


ప్రాజెక్టు పనుల వద్ద ఆందోళన చేస్తున్న ముంపు బాధితులు

చిన్నకోడూరు(సిద్దిపేట): చంద్లాపూర్ శివారులో నిర్మిస్తున్న రంగనాయక సాగర్ ప్రాజెక్టులో తాటి, ఈత చెట్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్రాజెక్టు కార్యాలయం ముందు ఆందోళన చేశారు. గ్రామంలో 154 కుటుంబాలు పూర్తిగా కుల వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో తాటి, ఈత చెట్లు ముంపునకు గురై ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. తమకు ఉపాధి అవకాశాలతో పాటు నష్టపరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పలువురు రైతులు తమకు నష్టపరిహారం పంపిణీలో వ్యత్యాసం చూపారని, తమకు సరైన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు అధికారులు అక్కడకు చేరుకుని నష్టపరిహార విషయం ఉన్నతాధికారులకు వివరించి న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.

సీపీఎస్ విధానం రద్దుచేసేదాక ఉద్యమిస్తాం

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

తొగుట(దుబ్బాక): కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేదాక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తెలిపారు. గుడికందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సెప్టెంబర్ 1- విద్రోహదినం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలన్నారు. ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు పరమేశ్వర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిల్పామోహన్‌రెడ్డి విజయం ఖాయం



బెజ్జంకి(సిద్దిపేట): నంద్యాలలో జరుగుతున్న శాసనసభ ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అఖండ విజయంతో గెలుపొందడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి శ్రీనివాస్‌రావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బెజ్జంకిలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ రోజు అక్కడ జరిగిన పోలింగ్ సరళిలో స్పష్టమైన ఆధిక్యత ఉన్నట్లు కనపడుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి రానున్న శాసనసభ ఎన్నికల్లో ఉంటాయని వైఎస్సార్‌సీపీ అత్యధిక స్థానాలు గెలిచి స్పష్టమైన మెజార్టీతో అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.

28న మల్లన్న ఆలయంలో హుండీ లెక్కింపు

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో ఈనెల 28న హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రామకృష్ణారావు తెలిపారు. బుధవారం కొమురవెల్లిలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న ఉదయం మల్లన్న ఆలయంలోని ఆలయ ముఖమండపంలో ఆలయంలోని మొత్తం హుండీలను లెక్కిస్తామని తెలిపారు. భక్తులు శ్రీమల్లికార్జున స్వామికి సమర్పించిన నగదు, మిశ్రమ వెండి, మిశ్రమ బంగారు ఆభరణాలతో పాటు బియ్యాన్ని లెక్కిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, ఏఈ ప్రతాప్, సిబ్బంది వైరాగ్యం జగన్, నర్సింహులు, బత్తిని పోచయ్య, మ్యాకల పోచయ్య, బి.అంజయ్య, సార్ల విజయ్‌కుమార్, కొండ శ్రీనివాస్, హైమత్, వెంకట్‌చారిలు పాల్గొన్నారు.

పొదుపులో అందరికీ ఆదర్శం

రూ.80 లక్షలు దాటిన నియమిత పొదుపు

- సంఘ సభ్యులకు తక్కువ వడ్డీతో రుణాలు
- సమష్టి కృషితో 'కోహెడ మహిళా పొదుపు సంఘం' పరుగులు


కోహెడ మహిళా పొదుపు సంఘం-1 కార్యాలయం

కోహెడ(హుస్నాబాద్)

నేటి పొదుపు భావితరాలకు ఓ మలుపు.. అనే సామెతను నిజం చేస్తోంది.. కోహెడ మహిళా పొదుపు సంఘం. స్వయంకృషితో సహకార ఉద్యమ బాటలో ముందుకు సాగుతోంది. 2003 సంవత్సరంలో ప్రారంభమైన సంఘం అంచలంచెలుగా సభ్యులు, పాలకవర్గం పరస్పర సహాయ సహకారాలతో అభివృద్ధి బాటలో పరుగులు పెడుతోంది. గ్రామీణ ప్రజల్లో సమష్టిగా పొదుపు చేసే అలవాటులో సంఘం కృషి ఎంతో ఉంది. ప్రతి సభ్యురాలికి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందిస్తూ వారి అర్థికాభివృద్ధికి పునాదులు వేస్తున్నారు. మహిళా సంఘం పరస్పర సహాయం, ప్రజాస్వామ్య పద్ధతి, స్వావలంబన ప్రాతిపదికలుగా సభ్యుల ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

50 మందితో ప్రారంభం..

2003లో 50 మంది సభ్యులతో సంఘం ప్రారంభమైంది. కోహెడ, కూరెల్లా, బస్వాపూర్, చంచెల్‌చెర్వుపల్లి, శ్రీరాములపల్లి, పరివేద, వింజపల్లి, రాంచంద్రాపూర్, బెజ్జంకి మండలం దాచారం సంఘాలతో కలిసి సమితిగా ఏర్పడింది. సభ్యుల ఆర్థికాభివృద్ధి మెరుగు పరచడమే లక్ష్యంగా మహిళా పొదుపు సంఘం-1 , మహిళా పొదుపు సంఘం -2గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం రెండు సంఘాల్లో సుమారు 1100 మంది సభ్యులు ఉన్నారు.

సభ్యులకు పొదుపు సంఘం చేయూత..

గ్రామీణ ప్రాంతాల్లో ఒక క్రమ పద్ధతితో నియమిత పొదుపు నెలకు రూ. 50ల చొప్పున పొదుపు చేసుకున్న సంఘం సభ్యులకు మూడింతలుగా అప్పు రుణ సౌకర్యం కల్పిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడుతోంది. నెలలో కనీసం ఒక రోజు సంపాదనను పొదుపు చేయటం వలన వృద్ధాప్యంలో ఇతరులపై ఆధార పడకుండా జీవితాన్ని స్వతంత్రంగా గడపగలిగే మనోధైర్యాన్ని సభ్యులలో కల్పిస్తోంది. గ్రామంలోని 18 నుంచి 65 సంవత్సరాలు నిండిన వారిని సంఘంలో సభ్యత్వం కల్పిస్తోంది. ఎంత ఎక్కువ మందిని చేర్పిస్తే అంత ఎక్కువ నిధులు పెరిగి ఎక్కువ సభ్యుల ఆర్థిక అవసరాలు తీర్చేందుకు సంఘం కృషి చేస్తుంది.

ఇంటి అవసరాలకు చింత లేదు..



ఇంటి అవసరాల కోసం పొదుపు డబ్బులు ఉపయోగపతున్నాయి. పొదుపు పై మూడింతలు అప్పును సంఘం నుంచి పొందాను. క్రమం తప్పకుండా ప్రతీ నెల పొదుపు డబ్బులు బాధ్యతతో చెల్లిస్తాము. తీసుకున్న అప్పు డబ్బులకు రూ.1 వడ్డీ తీసుకుంటారు.

– బందెల రాజమణి, గృహిణి, కోహెడ

బాధ్యతతో పని చేస్తున్నాం



బాధ్యతాయుతంగా సంఘం నియమ, నిబంధనలకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తాం. సంఘం అభివృద్ధికి బాధ్యతతో పనిచేస్తు ముందుకు సాగుతున్నాం. సంఘ అభివృద్ధికి సభ్యుల సహాయ సహకారాలు మరువలేనివి.

-లావణ్య, మహిళా పొదుపు సంఘం-1 గణాంకురాలు

సమష్టి కృషితో అభివృద్ధి పథంలో..



సమష్టి కృషితో పొదుపు సంఘం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. ఒకరికోసం అందరూ.. అందరికోసం ఒకరుగా తమ వంతు తోడ్పాటునందిస్తున్నం. సభ్యుల అభివృద్ధికి పాటుపడుతున్నాము.

– ఎడ్ల తార, మహిళా పొదుపు సంఘం-1 అధ్యక్షురాలు

రూపన్‌వాలా కమిటీ ప్రతుల దహనం


కమిటీ ప్రతులను దహనం చేస్తున్న దృశ్యం

సిద్దిపేటఎడ్యుకేషన్: పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల అధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎదుట బుధవారం రూపన్‌వాల కమిటీ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు శ్రీకాంత్, రవి మాట్లాడుతూ వేముల రోహిత్ మృతి విషయంలో వ్యక్తిగత కారణాలతో చనిపోయాడని తేల్చడం సరికాదన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, తిరుపతి, మల్లేశం, నాగరాజు, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రత్యేక చెక్‌పోస్టుల ఏర్పాటు



వాహనాలను తనిఖీలు చేపడుతున్న పోలీసులు

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట జిల్లాలో అక్రమ పశువుల రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో బుధవారం పోలీసులు ఆకస్మికంగా పలు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలతో జిల్లాలో బేగంపేట పోలీసు స్టేషన్ వద్ద, పొన్నాల ఎక్స్ రోడ్డు, రాజ్‌గోపాల్‌పేట వద్ద, గుగ్గిళ్ల క్రాసింగ్ వద్ద, పోతురెడ్డిపేట, వంటిమామిడి చౌరస్తా వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో సీఐ, ఎస్ఐలు రోడ్లపై వచ్చి వాహనాల తనిఖీలు చేపట్టారు.

నూతన కోర్సులతో వృత్తి విద్యకు మేలు

సిద్దిపేటఎడ్యుకేషన్: ఇంటర్ విద్యలో నూతన ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సంకల్పించడం సంతోషదాయకమని తెలంగాణ ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం. మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశపెట్టే అలోచన చేయడం శుభ పరిణామమని తెలిపారు. ఒకేషన్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగాల కల్పన కోసం కమిటీని ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ లక్ష్యానికి తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు.

అభ్యర్థులకు ఆఫర్ పత్రాల అందజేత


ఆఫర్ లెటర్లు అందిస్తున్న దృశ్యం

సిద్దిపేట జోన్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం స్కిల్స్ సెంటర్‌లో వివిధ కంపెనీలకు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ పత్రాలను అందజేశారు. సిద్దిపేట సెంటర్ కోఆర్డినేటర్ పవన్‌కుమార్ అధికార ప్రతినిధి సురేష్‌రెడ్డిలు 15 మంది అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను అందించారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, కుమార్, గణేష్, నరేష్, మానస, రజిత, మౌనిక, నిఖిల, అనూష తదితరులు పాల్గొన్నారు.

8వ రోజు కొనసాగిన తపాలా కార్మికుల సమ్మె

సిద్దిపేట టౌన్: వివిధ డిమాండ్ల సాధనలో భాగంగా తపాలా ఉద్యోగులుచేస్తున్న సమ్మె బుధవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. సిద్దిపేట పట్టణంలోని తపాలా కార్యాలయం ఎదుట ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ సంఘం సూచించిన సవరణలతో పాటు, జీడీఎస్ కమిటీ నివేదిక అమలు చేయాలన్నారు.జీడీఎస్ లకు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని కోరారు. సంఘ ప్రతినిధులు రాంచంద్రం, వెంకటేశ్, పర్శరాములు, మనోహర్, ఎల్లయ్య, చందర్‌రావు, నాంపల్లి, తిరుపతి రెడ్డి, మీనా, శ్రీలత పాల్గొన్నారు.

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

ఎస్‌జీఎఫ్ బాలికల జట్ల ఎంపిక

సిద్దిపేటఎడ్యుకేషన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్ 14, 17 విభాగాల్లో సిద్దిపేట అర్బన్ మండల స్థాయి బాలికల క్రీడా జట్ల ఎంపిక బుధవారం స్థానిక మినీస్టేడియంలో జరిగింది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ఎంపిక చేశారు. గురువారం బాలుర జట్ల ఎంపిక ఉంటుందని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సుజాత పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీలు సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్‌రావు, పీఈటీ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో నైతిక విలువలు

కొమురవెల్లి(సిద్దిపేట): క్రీడలు విద్యార్థుల నైతిక విలువలను పెంచుతాయని కొమురవెల్లి ఇన్‌చార్జి ఎంఈఓ రాములు అన్నారు. బుధవారం జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో హెచ్ఎం లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఎస్‌జీఎఫ్ క్రీడలను ఎంఈఓ రాములు ప్రారంభించారు. కొమురవెల్లి, గురువన్నపేట, గౌరాయపల్లి, ఐనాపూర్, మరిముచ్చాల పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పీఈటీ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ రాంనర్సయ్య, ఎస్ఎంసీ చైర్మన్ సార్ల కిష్టయ్య, హెచ్ఎంలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, మనోహర్, కనకారెడ్డి పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు టీటీయూ మద్దతు

చేర్యాల(సిద్దిపేట): సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ వచ్చే నెల ఒకటో తేదీన చేపట్టనున్న సామూహిక సెలవుకు తెలంగాణ టీచర్స్ యూనియన్ మద్దతు ఇస్తోందని మండలాధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పింఛన్ విధానం అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమించాలన్నారు. సమావేశంలో ప్రతినిధులు భాస్కర్, అచ్యుతేందర్, శ్రీనివాస్, నర్సింగారావు, రామలింగం, వేణు, జీవన్‌రెడ్డి, విజయ్, తిరుపతిరెడ్డి, రఘుపతి, జ్యోతి, వకుళాదేవి, జీవిత తదితరులు పాల్గొన్నారు.



చవితి సందడి

వినాయక చవితి సందడి అప్పుడే మొదలైంది. మండపాలు తుది మెరుగులు దిద్దుకొంటుండగా విగ్రహాల తరలింపు ఇప్పటికే మొదలైంది. పండుగ సమయం సమీపిస్తుండడంతో ప్రతిమల విక్రయాలు జోరందుకున్నాయి. విగ్రహాల తుదిమెరుగులు దిద్దుతున్నారు. మార్కెట్‌లోనూ తాకిడి పెరిగింది.
–ఫొటో: కె.సతీశ్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

'ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం'

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. దేవక్కపల్లెలో బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్, సీసీ కెమరాలను ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలో రూ. 7.75కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తోందన్నారు. గ్రామంలో రూ. పది లక్షలతో శ్మశానవాటిక, రూ. నాలుగు లక్షలతో మహిళా సంఘం అదనపు గది నిర్మించనున్నట్లు తెలిపారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన బాల వికాస సంస్థ, మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘాలను అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శరత్‌రావు,



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి

ఎంపీపీ దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ అభిలాష్, సర్పంచ్ వెంకటలక్ష్మి, నాయకులు రామకృష్ణరెడ్డి, శ్రీనివాస్‌గుప్త, డైరెక్టర్ సంపత్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రంగారావు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

'ఆలయాల అభివృద్ధికి కృషి'

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తోందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం చేర్యాల బస్టాండ్ సమీపంలో శబరిగిరీశ సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన రెండు ఐమాస్ లైట్లను ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, సర్పంచ్ ముస్త్యాల అరుణతో కలిసి ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. మొక్కలు నాటి ఆలయ ఆవరణలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎంపీపీ శ్రీధర్, సర్పంచ్ అరుణ, మల్లన్న ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డిని సమితి సభ్యులు సన్మానించారు. ఎమ్మెల్యే



వెంట మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఆగంరెడ్డి, ఎంపీటీసీ రవిచందర్, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొండయ్య, సమితి ప్రతినిధులు ఆంజనేయులు, వెంకటేశం, లింగం, రాములు, నాగరాజు, నాయకులు అంజయ్య, కృష్ణమూర్తి, హరి, నాగేశ్వర్ పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్లపై చర్యలేవి?

సిద్దిపేటఅర్బన్: మిట్టపల్లి పరిధిలోని హరిహర రెసిడెన్సీ వివాదాన్ని తేల్చడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆత్మకమిటి సభ్యుడు, టీఆర్ఎస్ నాయకుడు కనక మల్లయ్య, మిట్టపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణగౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ హరిహర రెసిడెన్సీ లేఅవుట్లో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని ఆరోపించారు. అధికారులు విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారన్నారు. మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించినా పట్టించుకోవడం లేదని, విచారణ నివేదికలను వెల్లడించడం లేదని అసహనం వ్యక్తంచేశారు. ఈఓపీఆర్డీని తొలగించాలని డిమాండ్ చేశారు. సుమారు 200 ఎకరాల్లో లేఅవుట్లు వేశారని, రూ. 2కోట్ల వరకు ఆదాయం పక్కదోవ పట్టిందన్నారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మల్లేశం, బాలయ్య పాల్గొన్నారు.

మంత్రి చొరవ అభినందనీయం

సిద్దిపేట జోన్: సిద్దిపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం కోసం భారీగా నిధుల మంజూరుకు మంత్రి హరీశ్ రావు చొరవ అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. అమృత్ పథకం కింద రూ.122 కోట్ల మంజూరుపై హర్షం వ్యక్తంచేశారు. సిద్దిపేటను క్లీన్ సిటీగా మారుస్తామన్నారు. సిద్దిపేటకు అత్యధిక నిధులు మంజూరయ్యాయన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు మల్లికార్జున్, ప్రభాకర్, ప్రవీణ్, నర్సయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ రాజనర్సు

Zone Guide

నేడు తీజ్ ఉత్సవాల ముగింపు

నంగునూరు(సిద్దిపేట): బద్దిపగ మదిర జేపీ తండాలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న తీజ్ ఉత్సవాలు గురువారంతో ముగుస్తాయని ఉత్సవ కమిటీ సభ్యులు బుక్యా గేమానాయక్, మాలోత్ వస్రం తెలిపారు. బుట్టలో మొలకెత్తిన ధాన్యాన్ని సాయంత్రం చెరువులో నిమజ్జనం చేస్తారని తెలిపారు.

విద్యుత్ బిల్లు వసూల్ క్యాంప్

నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల, మగ్దుంపూర్, నర్మేట, నంగునూరు గ్రామాల్లో గురువారం విద్యుత్ బిల్లుల వసూలు క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే క్యాంపులో వినియోగదారులు బిల్లులు చెల్లించాలని ఏఈ సూచించారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలోని కస్తూర్బా పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి శ్వేత బుధవారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులకు హాస్టల్ వసతి ఉంటుందని తెలిపారు.

1న పింఛన్ విద్రోహ దినం

చిన్నకోడూరు(సిద్దిపేట): సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం చిన్నకోడూరు ఉన్నత పాఠశాలలో వాల్ పోస్టర్‌లు ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఒకటో తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలన్నారు. నాయకులు శ్రీనివాస్, పద్మయ్య, శివకుమార్, రాజయ్య, రాజేశ్వర్‌రెడ్డి, రాంచంద్రం, రమేశ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

జాఫర్‌ఖాన్
అంశం: మండల అభివృద్ధి
ఎంపీడీఓ, చిన్నకోడూర్



సాక్షి: మండల పరిషత్ పరిధిలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి?

ఎంపీడీఓ: మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. సీసీ రోడ్లు, కుల సంఘాల భవనాలు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయి.

సాక్షి: హరితహారం, స్వచ్ఛభారత్‌లో భాగంగా ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

ఎంపీడీఓ: మొదటి విడత హరితహారం నుంచి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. మూడో విడతలో కూడా మొక్కలు నాటించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి: రైతులకు పశువుల పాక పనులు ఎలా నడుస్తున్నాయి?

ఎంపీడీఓ: మండలంలో పశువులపాకల నిర్మాణాలు బాగానే జరుగుతున్నాయి. ఇప్పటికే 90 పాకల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 50 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. పశువుల పాకల నిర్మాణం కోసం ఉపాధిహామీ అధికారులను సంప్రదించాలి.

సాక్షి: ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి ఎలా ఉంది?

ఎంపీడీఓ: చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ గ్రామాల్లో పీహెచ్‌సీలు ఉన్నాయి. ఎన్ఆర్ఎహెచ్ఎం కింద మంజూరైన ఆస్పత్రి అభివృద్ధి నిధులతో పనులు చేయిస్తున్నాం. రోగులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పనకు కృషిచేస్తున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

సాక్షి: సంక్షేమ పథకాలు ఏవిధంగా అమలవుతున్నాయి?

ఎంపీడీఓ: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆసరా, కల్యాణలక్ష్మి, బీడీ కార్మికుల జీవన భృతి వంటి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయి.

–చిన్నకోడూరు(సిద్దిపేట)

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.



Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer 4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.
The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.
Mrs. Reena and her mother-in-law both are Lawyers
Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ
ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ
iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.
iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648δ 2) δ24688δ
3) δ26488δ 4) δ28648δ
5) δ26848δ

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.


23) 5; None of the expression follows.


24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

విద్యా, ఉద్యోగ సమాచారం;
ప్రవేశాలు, ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు,
ఫెలోషిప్‌లకు సంబంధించిన లేటెస్ట్
అప్‌డేట్స్ కోసం క్లిక్ చేయండి..
www.sakshieducation.com

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది



అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



వందశాతం ఫలితాలు సాధించాలి

డీఐఈఓ నాగమునికుమార్

సిద్దిపేటఎడ్యుకేషన్‌: ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తోందని జిల్లా ఇంటర్మీడియట్‌ విద్యాధికారి(డీఐఈఓ) డాక్టర్‌ నాగమునికుమార్‌ తెలిపారు. బుధవారం సిద్దిపేట ప్రభుత్వ బాలికల కళాశాలలో ఫ్రెషర్స్‌ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా అన్ని రంగాల్లో ముందుందని, ఇంటర్మీడియట్‌ విద్యలోనూ మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థినిలు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు పేరు తీసుకురావాలన్నారు. బాలికల కాలేజీలో అడ్మిషన్‌ ఫీజులు లేవని, ఉచితంగా పుస్తకాలు సైతం అందిస్తున్నామని చెప్పారు. క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండాలని, ప్రతి కాలేజీకి క్రీడా సామగ్రిని పంపిణీ చేశామన్నారు. అనంతరం విద్యార్థినుల నిర్వహించిన ఆటపాటలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ శివకుమార్‌, జీజేఎల్‌ఏ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం



హుస్నాబాద్‌: పట్టణంలోని సీవీ రామన్‌ హైస్కూల్‌లో బుధవారం మట్టి విగ్రహాల తయారీ, ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా మట్టి విగ్రహాలు తయారు చేసి.. వాటి ప్రాముఖ్యాన్ని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌ కాయిత నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి వినాయకులనే పూజించాలన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చవితి సందర్భంగా ప్రతి విద్యార్థి తమ ఇంట్లో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హై‘టెన్షన్‌’

రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు వారివి.. ఒక్క పంట పండకపోయినా అర్థాకలితో ఉండాల్సిందే. అలాంటి రైతుల్లో హైటెన్షన్‌ లైన్ల సమస్య వచ్చింది. ఈక్రమంలో బుధవారం మండలంలోని చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన రైతులు.. వారి భూముల్లో జరుగుతున్న పనులను నిలిపివేయించి.. తమ బాధలను ‘సాక్షి’తో పంచుకున్నారు.



ఓ రైతు పొలంలో హైటెన్షన్‌ టవర్‌ కోసం తీసిన గుంత

- వ్యవసాయ భూముల మీదుగా విద్యుత్తు టవర్ల నిర్మాణాలు
- అనుమతి లేకుండా పనులు.. అడ్డొస్తే కేసులు
- చిన్నగుండవెల్లి రైతుల ఆందోళన

సిద్దిపేటరూరల్‌: మండల పరిధిలోని చిన్నగుండవెల్లి గ్రామ రైతుల పొలాల నుంచి సోలార్‌ ప్లాంట్‌ కోసం హైటెన్షన్‌ టవర్లు, వైర్ల ఏర్పాటు కోసం ఓ ప్రైవేట్‌ కంపెనీ యజమాన్యం పనులు మొదలు పెట్టింది. ఈక్రమంలో చిన్నగుండవెల్లి గ్రామంలో 18 మంది రైతులకు చెందిన సుమారు 150 ఎకరాల్లో 8 టవర్లతో పాటు వైర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందు కోసం నాలుగు నెలల క్రితం సదరు ప్రైవేట్‌ కంపెనీ యజమాన్యం.. రైతులతో చర్చలు జరిపినా ఫలించలేదు. దీంతో అప్పటి నుంచి పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా, 15 రోజులుగా కంపెనీ ప్రతినిధులు తమ పొలాల్లో పర్యటిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. అడ్డుపడితే సిద్దిపేట రూరల్‌ పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారని తెలిపారు.

రాజకీయ నాయకుల అండ

ఏడాదికి మూడు పంటలు పండే మా భూముల్లో హైటెన్షన్‌ టవర్లు వేయడం సరికాదు. ప్రైవేట్‌ కంపెనీ వాళ్లకు చిన్నగుండవెల్లి ఎంపీటీసీ అండగా ఉండటంతో వాళ్లు రెచ్చిపోతున్నారు. మా భూములను వదులుకునే పరిస్థితి లేదు. ఏంతకైనా తెగిస్తాం.

– వెంకట్‌రెడ్డి

ఎవుసమే మాకు బతుకు

మాది వ్యవసాయ కుటుంబం. పంట పడిస్తేనే కూడు. నాకు 2 ఎకరాల పొలం ఉంది. ఇందులో మా ఆయన నేను ఎవుసం చేస్తూ ఇద్దరు పిల్లల్ని సాదుకుంటున్నాం. ఇలాంటి భూమిలో కరెంట్‌ పోల్లు వేయడం మంచిది కాదు. దయ చేసి మాలాంటోళ్ల జోలికి రావొద్దు.

– కానుగుల లక్ష్మి

పోలీసోళ్లు వస్తున్నరు

చిన్నగుండవెల్లి శివారులో నాకు 6 ఎకరాల సాగు భూమి ఉంది. వాటిలో నుంచి హైటెన్షన్‌ వైర్ల కోసం టవర్లు వేస్తానంటే ఒప్పుకోలేదు. వారం రోజుల క్రితం నేను, నా భార్య పొలం పనులు చేసుకుంటుండగా టవర్లు వేసే ప్రైవేట్‌ కంపెనీ వాళ్లు వచ్చి గొడవపడ్డారు. పైగా వాళ్లే నాపై కేసు పెట్టారు. అప్పటి నుంచి మా ఇంటికి రోజు పోలీసోళ్లు తిరిగిపోతున్నరు. ఇంటికి వెళ్లాలంటే భయం అవుతుంది.

– రాజరాంగారి రాజిరెడ్డి, రైతు

సమన్వయంతో పండుగ చేసుకుందాం

సన్నాహక కమిటీ సమావేశంలో వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్‌ రాజనర్సు

సిద్దిపేటజోన్‌: వినాయక చవితి ఉత్సవాలను సమన్వయంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా సమష్టిగా కృషి చేద్దామని సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి, మున్సిపల్‌ చైర్మన్‌ రాజనర్సు, కమిషనర్‌ రమణాచారి పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్‌ కార్యాలయంలో జరిగిన సన్నాహక కమిటీ సమావేశంలో వివిధ పార్టీలు, ఉత్సవ కమిటీలు, అధికారుల అభిప్రాయాలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతియుతంగా నవరాత్రులు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. పండుగ సందర్భంగా బందోబస్తుతో పాటు నిర్వాహకులకు తమ శాఖ పూర్తిగా సహకరిస్తుందని ఏసీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌ రాజనర్సు మాట్లాడుతూ.. కోమటి చెరువు ఆధునీకరణ పనులు కొనసాగుతున్నందున వినాయక నిమజ్జనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. కమిషనర్‌ రమణాచారి మాట్లాడుతూ.. మున్సిపల్‌ ఆధ్వర్యంలో సహకారం అందిస్తామని, చెరువు వద్ద బారికేడ్లు, మండపాల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపడతామన్నారు. అంతకు ముందు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అయిత బాల్‌రాజేశం మాట్లాడుతూ.. కోమటి చెరువులో బతుకమ్మ, వినాయక నిమజ్జనాల సంస్కృతి ఆచారంగా వస్తోందన్నారు. డీజే అనుమతి ఇవ్వాలని పోలీస్‌ శాఖను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్‌, రాజు, వెంకట్‌, మోహీజ్‌, మల్లికార్జున్‌, నాగరాజు, ప్రవీణ్‌, శ్రీనివాస్‌ యాదవ్‌, తహసీల్దార్‌ పరమేశం, డీఈ లక్ష్మణ్‌, ఏఈ ఇంత్యాజ్‌, నీటి పారుదల శాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, ఫైర్‌ ఆఫీసర్‌ శ్రవణ్‌, సీఐలు ఆంజనేయులు, శివశంకర్‌, ఎస్‌ఐ రాజేంద్రప్రసాద్‌, టీఆర్‌ఎస్‌ నాయకుడు మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయకులు జనార్దన్‌, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పు‘టీకా’యేనో..?



సిద్దిపేట పట్టణంలోని ఎంసీహెచ్‌ ఆస్పత్రిలో తమ చిన్నారులకు వ్యాక్సిన్‌ వేయించేందుకు బాలింతలు ముప్పతిప్పలు పడుతున్నారు. గంటల కొద్దీ ఎదురుచూస్తుండటంతో పిల్లలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. వ్యాక్సిన్‌ ఇచ్చే గదిలో సగం వరకు ఫర్నిచర్‌ ఉంటంతో అటు బాలింతలు.. ఇటు సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉండటంతో ఒకరు వివరాల నమోదు, మరొకరు వ్యాక్సిన్‌ వేస్తున్నారు.

– స్టాఫ్‌ ఫొటోగ్రాఫర్‌, సిద్దిపేట

జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్‌కు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ

కొండపాక(గజ్వేల్‌): మండల కేంద్రం కొండపాకలోని వేదా ఇంటర్నేషనల్‌ స్కూల్‌/కాలేజీలో స్కూల్‌ గేమ్స్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో కొనసాగిన మండల స్థాయి వాలీబాల్‌, కబడ్డీ, ఖోఖో క్రీడలు బుధవారంతో ముగిశాయి. వివిధ పాఠశాలలకు చెందిన 84 మంది విద్యార్థినులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోటీల్లో కొండపాక హైస్కూల్‌, మర్పడ్గ, సిర్సనగండ్ల, అంకిరెడ్డిపల్లి, బందారం, దుద్దెడ, కుకునూరుపల్లి, లకుడారం, ఎర్రవల్లి, కుకునూరుపల్లి సెయింట్‌ ఆన్స్‌ హైస్కూల్‌ నుంచి సుమారు 400 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి.. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్‌ డైరెక్టర్లు మురళీధర్‌, లక్ష్మణ్‌రావు, పీఈటీలు, తోట సతీశ్‌, రాజ్‌కుమార్‌, గంగా భవానీ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..
సెల్ఫీ తీసి పంపండి



రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. ఆ విగ్రహంతో సెల్ఫీ తీసి పంపండి.. మీ పేరు, చిరునామా కూడా పంపండి.

ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తాం

వాట్సాప్‌ చేయాల్సిన నంబర్‌:
90105 05588

హలో సాక్షి..

సిద్దిపేట:	98665 53321
సిద్దిపేట రూరల్:	90109 09073
సిద్దిపేట అర్బన్:	99859 16666
చిన్నకోడూరు:	97054 44264
నంగునూరు:	97053 47326
బెజ్జంకి:	94405 01027
చేర్యాల:	80961 45250
కొమురవెల్లి	95055 07605

సాక్షి సిద్దిపేట

మన సిద్దిపేట

గురువారం | ఆగస్టు | 24 | 2017





సిద్దిపేట జోన్: సిద్దిపేట పట్టణంలోని 28వ వార్డులో పైప్‌లైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

రేడియేషన్ ముప్పు

- యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన
- నివాసాల మధ్యే సెల్ టవర్లు
- అధికారులు, పాలకవర్గాల నిర్లక్ష్యం

సిద్దిపేటరూరల్:

నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్యే ఇష్టారీతిన సెల్ టవర్ల ఏర్పాటుతో చుట్టుపక్కల వారికి రేడియేషన్ ముప్పు తప్పడం లేదు. సెల్‌టవర్ల నుంచి వెలువడుతున్న రేడియేషన్‌తో ముప్పు పొంచిఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. భారీగా అద్దెలు చెల్లిస్తుండడంతో ఇళ్లపై సెల్‌టవర్ల ఏర్పాటుకు చేస్తే యజమానులు కూడా అంగీకరిస్తున్నారు.

సెల్‌టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వం కొన్ని నిబంధనలు రూపొందించింది. టవర్ల ఏర్పాటుకు మొదట స్థలం ఎంపిక చేసుకున్న తర్వాత అగ్నిమాపక శాఖ అధికారి అనుమతి తీసుకోవాలి. దీంతో పాటు స్థానికుల అభిప్రాయాలు తీసుకోవాలి. పట్టణంలో అయితే పురపాలక, గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీ అనుమతి పొందాలి. కానీ, అవి ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. 3జీ, 4జీ పేరుతో టవర్ల సామర్థ్యం పెరిగిన కొద్దీ రేడియేషన్ పెరుగుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సెల్ టవర్ల ఏర్పాటుతో కలిగే ఇబ్బందులపై ప్రభుత్వం గతంలో సర్వే చేయించిన ప్రభుత్వం 2008లో షరతులతో కూడిన నిబంధనలు విధిస్తూ జీఓ 183ను విడుదల చేయడంతో పాటు జనవాసాల మధ్య టవర్లు ఏర్పాటు చేయకూడదని చెప్పింది. అయినా నిబంధనలు బుట్టదాఖలవుతూనే ఉన్నాయి. జనవాసాల మధ్య టవర్లను నివారించడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారు.

జనావాసాల మధ్య ఉన్న టవర్ల నుంచి వెలువడే రేడియేషన్‌తో గర్భంలో ఉన్న శిశువు పిండంపై ప్రభావం పడి అంగవైకల్యం కలిగే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. థైరాయిడ్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్ భారిన పడే అవకాశాలూ లేకపోలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో సెల్‌టవర్ల వద్ద ఉపయోగించే జనరేటర్ల వాడకంతో ఇబ్బందులు కలుగుతున్నాయి.

వెంటనే పాలకవర్గాలు, అధికారులు స్పందించి జనావాసాల మధ్య సెల్ టవర్ల ఏర్పాటును నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.





సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సెల్‌టవర్లు

రేడియేషన్‌తో ఆరోగ్య సమస్యలు



పట్టణంలో రోజురోజుకూ సెల్‌టవర్లు పెరుగుతున్నాయి. మా కాలనీలో ఇంటిపక్కనే సెల్ టవర్ ఉండడంతో రేడియేషన్ వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

–రాజిరెడ్డి, సిద్దిపేట

నిబంధనలు పాటించడం లేదు



సెల్‌టవర్ ఏర్పాటుకు ప్రభుత్వం విధించిన నిబంధనలు ఎవరూ పాటించడం లేదు. దీంతో జనావాసాల మధ్య, ఇళ్లపైనే టవర్లు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలి.

–రమేశ్‌గౌడ్, సిద్దిపేట

న్యూస్ బాక్స్

ఆస్పత్రిలో సిబ్బందిని నియమించాలి



వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్

నంగునూరు(సిద్దిపేట): నంగునూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని సర్పంచ్ దేవులపల్లి యాదగిరి బుధవారం డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 50పడకల ఆస్పత్రిని అన్ని హంగులతో నిర్మించినా పూర్తిస్థాయిలో సిబ్బంది లేక సరైన చికిత్స అందడంలేదన్నారు. ఇటీవల పాము కాటుకు గురైన చిన్నారి, విషం సేమించిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకొని రాగా సిబ్బంది లేక చికిత్స అందలేదని, దాంతో వారు మృతి చెందారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి 24గంటల వైద్యసేవలు అందించాలన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రాష్ట్రానికే ఆదర్శం

సిద్దిపేటజోన్:



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి

అమృత్ పథకం కింద సిద్దిపేట మున్సిపాలిటీకి రూ. 122 కోట్లు మంజూరు చేసి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ విధానంతో సిద్దిపేటను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపే ప్రయోగం అభినందనీయమని పదో వార్డు కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృషితో నిధులు మంజూరయ్యాయన్నారు. మూడు దశల్లో రూ.380 కోట్లతో పట్టణాభివృద్ధికి మంత్రి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అభినందించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించడం లేదా?

- కబోదిలా వ్యవహరిస్తున్న ప్రతాప్‌రెడ్డి
- జెడ్పీ వైస్ చైర్మన్ సారయ్య

నంగునూరు(సిద్దిపేట): సీఎం కేసీఆర్‌కు అవార్డు రావడాన్ని జీర్ణించుకోలేని వంటేరు ప్రతాప్‌రెడ్డి కళ్లు లేని కబోదిలా మాట్లాడుతున్నారని జెడ్పీ వైస్‌చైర్మన్ రాగుల సారయ్య ఎద్దేవా చేశారు. రంగనాయకసాగర్ కుడికాలువ నిర్మాణం పనులను బుధవారం ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డితో కలసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు రావడం అభినందనీయమన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు కాలువల ద్వారా సాగు నీరందించేందుకు కృషిచేస్తుంటే ప్రతిపక్షాలు ప్రాజెక్ట్‌లను అడ్డుకుంటూ మొసలి కన్నీరు కారుస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం రైతులు అష్టకష్టాలు పడ్డా పట్టించుకోని నాయకులు ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రంగనాయక సాగర్ కుడి కాలువ పనులకు భూములిచ్చిన రైతులు డబ్బులు చేతికందకున్నా పనులకు సహకరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ నర్సింలుయాదవ్, నాయకులు నర్సింలు, కృష్ణ, శేఖర్, మహేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్

'సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం'

చేర్యాల(సిద్దిపేట): ముస్లిం మహిళల జీవితాలకు భరోసా కల్పించేలా సుప్రీం కోర్టు ట్రిపుల్ తలాక్ విధానం చెల్లబోదంటూ తీర్పునివ్వడం హర్షణీయమని బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ జయలక్ష్మి అన్నారు. చేర్యాలలో ఆమె మాట్లాడుతూ ఈ తీర్పు ముస్లిం మహిళల సాధికారతకు తోడ్పడుతుందన్నారు. బీజేపీ మొదటి నుంచి తలాక్ విధానాన్ని వ్యతిరేకించిందని ఆమె అన్నారు.

లోకల్ వాయిస్

మట్టి గణపతులను పూజించాలి



చిన్నకోడూరు(సిద్దిపేట): వినాయక చవితి పండుగ రోజు మట్టి విగ్రహాలనే పూజించాలి. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి గణపతులకు పూజలు చేయాలి. యువజన సంఘాలు మట్టి ప్రతిమలనే ప్రతిష్ఠించాలి. పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యత. రసాయనాలతో కూడిన రంగులు వాడడంతో పర్యావరణం దెబ్బతింటుంది.

–సుధాకర్, పెయింటర్

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.

ఎమ్. చంద్రారెడ్డి
9912220353

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ



చవితి సందడి

వినాయక చవితి సందడి అప్పుడే మొదలైంది. మండపాలు తుది మెరుగులు దిద్దుకొంటుండగా విగ్రహాల తరలింపు ఇప్పటికే మొదలైంది. పండుగ సమయం సమీపిస్తుండడంతో ప్రతిమల విక్రయాలు జోరందుకున్నాయి. విగ్రహాల తుదిమెరుగులు దిద్దుతున్నారు. మార్కెట్‌లోనూ తాకిడి పెరిగింది.
–ఫొటో: కె.సతీశ్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

ఎస్‌జీఎఫ్ బాలికల జట్ల ఎంపిక

సిద్దిపేటఎడ్యుకేషన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్ 14, 17 విభాగాల్లో సిద్దిపేట అర్బన్ మండల స్థాయి బాలికల క్రీడా జట్ల ఎంపిక బుధవారం స్థానిక మినీస్టేడియంలో జరిగింది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ఎంపిక చేశారు. గురువారం బాలుర జట్ల ఎంపిక ఉంటుందని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సుజాత పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీలు సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్‌రావు, పీఈటీ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో నైతిక విలువలు

కొమురవెల్లి(సిద్దిపేట): క్రీడలు విద్యార్థుల నైతిక విలువలను పెంచుతాయని కొమురవెల్లి ఇన్‌చార్జి ఎంఈఓ రాములు అన్నారు. బుధవారం జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో హెచ్ఎం లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఎస్‌జీఎఫ్ క్రీడలను ఎంఈఓ రాములు ప్రారంభించారు. కొమురవెల్లి, గురువన్నపేట, గౌరాయపల్లి, ఐనాపూర్, మరిముచ్చాల పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పీఈటీ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ రాంనర్సయ్య, ఎస్ఎంసీ చైర్మన్ సార్ల కిష్టయ్య, హెచ్ఎంలు నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, మనోహర్, కనకారెడ్డి పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు టీటీయూ మద్దతు

చేర్యాల(సిద్దిపేట): సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ వచ్చే నెల ఒకటో తేదీన చేపట్టనున్న సామూహిక సెలవుకు తెలంగాణ టీచర్స్ యూనియన్ మద్దతు ఇస్తోందని మండలాధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పింఛన్ విధానం అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమించాలన్నారు. సమావేశంలో ప్రతినిధులు భాస్కర్, అచ్యుతేందర్, శ్రీనివాస్, నర్సింగారావు, రామలింగం, వేణు, జీవన్‌రెడ్డి, విజయ్, తిరుపతిరెడ్డి, రఘుపతి, జ్యోతి, వకుళాదేవి, జీవిత తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం’

బెజ్జంకి(సిద్దిపేట): ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. దేవక్కపల్లెలో బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్, సీసీ కెమరాలను ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలో రూ. 7.75కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తోందన్నారు. గ్రామంలో రూ. పది లక్షలతో శ్మశానవాటిక, రూ. నాలుగు లక్షలతో మహిళా సంఘం అదనపు గది నిర్మించనున్నట్లు తెలిపారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన బాల వికాస సంస్థ, మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘాలను అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శరత్‌రావు,



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి

ఎంపీపి దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ అభిలాష్, సర్పంచ్ వెంకటలక్ష్మి, నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గుప్త, డైరెక్టర్ సంపత్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రంగారావు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

‘ఆలయాల అభివృద్ధికి కృషి’

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తోందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం చేర్యాల బస్టాండ్ సమీపంలో శబరిగిరీశ సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన రెండు ఐమాస్ లైట్లను ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, సర్పంచ్ ముస్త్యాల అరుణతో కలిసి ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. మొక్కలు నాటి ఆలయ ఆవరణలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎంపీపీ శ్రీధర్, సర్పంచ్ అరుణ, మల్లన్న ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డిని సమితి సభ్యులు సన్మానించారు. ఎమ్మెల్యే



వెంట మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఆగం రెడ్డి, ఎంపీటీసీ రవిచందర్, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొండయ్య, సమితి ప్రతినిధులు ఆంజనేయులు, వెంకటేశం, లింగం, రాములు, నాగరాజు, నాయకులు అంజయ్య, కృష్ణమూర్తి, హరి, నాగేశ్వర్ పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్లపై చర్యలేవి?

సిద్దిపేటఅర్బన్: మిట్టపల్లి పరిధిలోని హరిహర రెసిడెన్సీ వివాదాన్ని తేల్చడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆత్మకమిటి సభ్యుడు, టీఆర్ఎస్ నాయకుడు కనక మల్లయ్య, మిట్టపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణగౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ హరిహర రెసిడెన్సీ లేఅవుట్లో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని ఆరోపించారు. అధికారులు విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారన్నారు. మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించినా పట్టించుకోవడం లేదని, విచారణ నివేదికలను వెల్లడించడం లేదని అసహనం వ్యక్తంచేశారు. ఈఓపీఆర్డీని తొలగించాలని డిమాండ్ చేశారు. సుమారు 200 ఎకరాల్లో లేఅవుట్లు వేశారని, రూ. 2కోట్ల వరకు ఆదాయం పక్కదోవ పట్టిందన్నారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మల్లేశం, బాలయ్య పాల్గొన్నారు.

మంత్రి చొరవ అభినందనీయం

సిద్దిపేట జోన్: సిద్దిపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం కోసం భారీగా నిధుల మంజూరుకు మంత్రి హరీశ్ రావు చొరవ అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. అమృత్ పథకం కింద రూ.122 కోట్ల మంజూరుపై హర్షం వ్యక్తంచేశారు. సిద్దిపేటను క్లీన్ సిటీగా మారుస్తామన్నారు. సిద్దిపేటకు అత్యధిక నిధులు మంజూరయ్యాయన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు మల్లికార్జున్, ప్రభాకర్, ప్రవీణ్, నర్సయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ రాజనర్సు

Zone Guide

నేడు తీజ్ ఉత్సవాల ముగింపు

నంగునూరు(సిద్దిపేట): బద్దిపగ మదిర జేపీ తండాలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న తీజ్ ఉత్సవాలు గురువారంతో ముగుస్తాయని ఉత్సవ కమిటీ సభ్యులు బుక్యా గేమానాయక్, మాలోత్ వస్రం తెలిపారు. బుట్టలో మొలకెత్తిన ధాన్యాన్ని సాయంత్రం చెరువులో నిమజ్జనం చేస్తారని తెలిపారు.

విద్యుత్ బిల్లు వసూల్ క్యాంప్

నంగునూరు(సిద్దిపేట): పాలమాకుల, మగ్దుంపూర్, నర్మేట, నంగునూరు గ్రామాల్లో గురువారం విద్యుత్ బిల్లుల వసూలు క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే క్యాంపులో వినియోగదారులు బిల్లులు చెల్లించాలని ఏఈ సూచించారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలోని కస్తూర్బా పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారి శ్వేత బుధవారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులకు హాస్టల్ వసతి ఉంటుందని తెలిపారు.

1న పింఛన్ విద్రోహ దినం

చిన్నకోడూరు(సిద్దిపేట): సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం చిన్నకోడూరు ఉన్నత పాఠశాలలో వాల్ పోస్టర్‌లు ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఒకటో తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలన్నారు. నాయకులు శ్రీనివాస్, పద్మయ్య, శివకుమార్, రాజయ్య, రాజేశ్వర్‌రెడ్డి, రాంచంద్రం, రమేశ్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



జాఫర్‌ఖాన్
అంశం: మండల అభివృద్ధి
ఎంపీడీఓ, చిన్నకోడూర్

సాక్షి: మండల పరిషత్ పరిధిలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి?
ఎంపీడీఓ: మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. సీసీ రోడ్లు, కుల సంఘాల భవనాలు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయి.
సాక్షి: హరితహారం, స్వచ్ఛభారత్‌లో భాగంగా ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?
ఎంపీడీఓ: మొదటి విడత హరితహారం నుంచి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. మూడో విడతలో కూడా మొక్కలు నాటించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం.
సాక్షి: రైతులకు పశువుల పాక పనులు ఎలా నడుస్తున్నాయి?
ఎంపీడీఓ: మండలంలో పశువులపాకల నిర్మాణాలు బాగానే జరుగుతున్నాయి. ఇప్పటికే 90 పాకల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 50 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. పశువుల పాకల నిర్మాణం కోసం ఉపాధిహామీ అధికారులను సంప్రదించాలి.
సాక్షి: ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి ఎలా ఉంది?
ఎంపీడీఓ: చిన్నకోడూరు, ఇబ్రహీంనగర్ గ్రామాల్లో పీహెచ్‌సీలు ఉన్నాయి. ఎన్ఆర్ఎహెచ్ఎం కింద మంజూరైన ఆస్పత్రి అభివృద్ధి నిధులతో పనులు చేయిస్తున్నాం. రోగులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పనకు కృషిచేస్తున్నాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.
సాక్షి: సంక్షేమ పథకాలు ఏవిధంగా అమలవుతున్నాయి?
ఎంపీడీఓ: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆసరా, కల్యాణలక్ష్మి, బీడీ కార్మికుల జీవన భృతి వంటి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయి.
–చిన్నకోడూరు(సిద్దిపేట)



దుబ్బాక నుంచి చీకోడ్‌కు వెళ్లే రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ ఓ వైపున పొలాల వైపుకు వంగి ఉంది. దీంతో ఇటు ప్రయాణికులకు, అటు రైతులకు ఇబ్బందికరంగా మారింది. రాత్రి వేళలో రోడ్డున వెళ్లే ప్రయాణికులు దానిని ఢీకొట్టే అవకాశం ఉంది. –దుబ్బాకరూరల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

గణనాథుని పండుగ వచ్చే..

కొలువుదీరనున్న బొజ్జగణపయ్యలు



- నవరాత్రులకు సిద్ధంగా విగ్రహాలు, మండపాలు
- భారీగా పెరిగిన లడ్డూల ధరలు
- కొనుగోళ్లలో బిజీగా భక్తులు
- డీజేలకు అనుమతి లేదు

ముస్తాబైన మండపాలు

మినీ గణపతులకు మెరుగులు దిద్దుతున్న కళాకారులు

దుబ్బాకరూరల్(దుబ్బాక):ఎప్పుడెప్పుడు అని ఎదురు చూస్తున్న వినాయక చవితి రానే వచ్చేసింది. వినాయకుడు అంటే చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఇష్టపడతారు. చిన్న పిల్లలు ఉత్సాహంతో ఉరుకలేస్తారు. బొజ్జ గణపయ్య అంటే పిల్లలకు చాలా ఇష్టం. ఇక పెద్దలు, యువకులు వినాయక నవరాత్రులను అంగరంగ వైభవంగా జరుపుతారు. వినాయక చవితి రోజున స్వీటు పదార్థలు, పిండి వంటలు చేసి బొజ్జగణపయ్యకు నైవేద్యం పెడతారు. నవరాత్రులు ముగిసే వరకు మండపాల వద్ద భజన చప్పుళ్లు, ఆట పాటలతో అలరిస్తాయి. ఈనెల 25, తేదీన శుక్రవారం వినాయక చవితి కావడంతో మండలంలోని యువజన సంఘాలు, యూత్ అసోసియేషన్, వివిధ సంఘాలకు చెందిన వారు వినాయక నవరాత్రి ఉత్సవాలను జరపడానికి రెండు రోజుల ముందుగానే మండపాల నిర్మాణంలో నిమగ్నమయ్యారు. చిన్న పెద్ద తేడా లేకుండా బొజ్జ గణపయ్యకు నవరాత్రి పూజలు చేయడానికి మండపాలను సిద్ధం చేస్తున్నారు. ఈసారి గణనాథులను కొనాలంటే ధరలు మండిపోతున్నాయి. ఒక వైపు జీఎస్టీ కూడా వినాయకులకు వర్తిస్తుంది. మండలంలోని అన్ని గ్రామాల్లో మొత్తం 182 గణనాథులను పెట్టడానికి మండపాలను సిద్ధం చేస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సావాల సందర్భంగా దుబ్బాక పోలీసులు యువజన సంఘాలతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. కొంతమంది యువజన సంఘాలు గణేష్‌లను హైదరాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తారు. అదే విధంగా గణనాథులను దుబ్బాక పట్టణంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.

అనుమతి తీసుకోవాలి



వినాయక నవరాత్రులు నిర్వహించే యువజన సంఘాలు, యూత్ సభ్యులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. వినాయక నవరాత్రులను శాంతి యుత వాతావరణంలో జరపాలి. డీజేలు పెట్టకూడదు. ఒకవేళ ఎవరైనా సౌండ్ సిస్టమ్ పెడితే చట్టపరమైన చర్యలు ఉంటాయి.–ఎస్ఐ.సుభాష్‌గౌడ్, దుబ్బాక

సిద్ధంగా మండపాలు



రెండు మూడు రోజుల నుంచి వినాయక మండలపాలను సిద్ధం చేస్తున్నాం. వినాయకులకు ఈసారి ఎక్కువగా ధరలు ఉన్నాయి. నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుతాం.

–సుంకోజి ప్రవీణ్, యూత్ సభ్యుడు

న్యూస్ బాక్స్

పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

తొగుట(దుబ్బాక):పీఆర్టీయూ మండల శాఖ కార్యవర్గం ఎన్నికలు బుధవారం మండల పరిధిలోని గుడికందుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా వంగ వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పుల్లగూర్ల రామచంద్రారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి, కార్యదర్శిగా జి.ప్రసాద్, మహిళా కార్యదర్శిగా కె.పద్మ, కార్యదర్శిగా ఎన్.పద్మ ఎన్నికయ్యారు.

అంబేడ్కర్ భవనానికి నిధుల మంజూరుపై హర్షం

దుబ్బాక:నియోజక వర్గ కేంద్రమైన దుబ్బాక పట్టణంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయడంపై టీఆర్ఎస్ నగర పంచాయతీ అధ్యక్షులు ఆస స్వామి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ కేంద్రమైన దుబ్బాకలో ఆధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అంబేడ్కర్ భవనాన్ని నిర్మించడానికి కృషి చేస్తామన్నారు. అంబేడ్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



దుబ్బాకరూరల్(దుబ్బాక):వాతావరణం కలుషితం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని దుబ్బాక ఎంపీపీ ర్యాకం పద్మ లిపారు. బుధవారం మండలంలోని చిట్టాపూర్‌లో వివిధ రకాల పండ్లు, పూల మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు.

తలాక్‌పై హర్షం



మిరుదొడ్డి(దుబ్బాక): ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పునివ్వడంతో భారత రాజ్యాంగంలో ముస్లిం మహిళలకు కూడా అరుదైన గౌరవం దక్కినట్లయ్యిందని బీజేపీ దుబ్బాక నియోజక వర్గం నాయకుడు కాస్గంటి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మిరుదొడ్డిలో విలేకరులతో మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగలో హిందూ మహిళలకు పొందు పర్చిన హక్కుల చట్టాలను ముస్లిం మహిళలకు కూడా వర్తింపజేయడం గర్వించదగిన విషయమన్నారు. రాజ్యాంగ చట్టాల ముందు అన్ని మతాలు సమానమేనన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల రోశయ్య, ఎల్మల దేవరాజు, మొగుళ్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఆంధ్రాబ్యాంక్‌పై చర్యలు తీసుకోవాలి



దుబ్బాకరూరల్(దుబ్బాక):రైతులు బ్యాంక్ రుణాల కోసం నోడ్యూ సర్టిఫికెట్ కావాలని దుబ్బాకలోని ఆంధ్రాబ్యాంక్‌కు పోతే రైతుల వద్ద నుంచి రూ.120 తీసుకుని నోడ్యూ సర్టిఫికెట్ ఇస్తుండ్రు. రైతుల నుంచి డబ్బులు వసూ లు చేస్తున్న ఆంధ్రాబ్యాంక్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

–ఎంగారి రాజిరెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.

E. రాజు 9666687709



వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 –సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

న్యూస్ బాక్స్

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

రాయపోలు(దుబ్బాక):వినాయక నవరాత్రోత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని తొగుట సీఐ వెంకటేశం సూచించారు. రాయపోలు, బేగంపేట పోలీసుస్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులతో బుధవారం రాయపోలులో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాయపోలు, బేగంపేట ఎస్సైలు నర్సింలు, మధుసూదన్‌రెడ్డి, రాయపోలు ఎంపీటీసీ రాజుగౌడ్,పలుపార్టీలనాయకులు న్నారు.

తొగుట(దుబ్బాక):పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తొగుట సీఐ వెంకటేశం సూచించారు. పోలీస్ స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక మండపాల వద్ద కరెంట్ ఏర్పాటుకు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రంగ కృష్ణ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

దుబ్బాక:ముస్లిం మహిళల జీవితాలకు భరోసానిస్తూ ట్రిపుల్ తలాక్ విధానం చెల్లబోదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవిందుగారి సుధారెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక విలేకరులతో ఆమె మాట్లాడుతూ పురుషులతో సమానంగా సమానత్వ హక్కుల కోసం పోరాడుతున్న ముస్లిం మహిళలకు సుప్రీంకోర్టు తీర్పు ఎంతో భరోసా ఇచ్చిందన్నారు.

స్కూల్ గేమ్స్ ప్రారంభం

మిరుదొడ్డి(దుబ్బాక): జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం మిరుదొడ్డిలో స్కూల్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ క్రీడాంశాలల్లో పోటీలు నిర్వహించారు. గరువారం బాలికలను క్రీడా పోటీలు నిర్వహించి జిల్లా జట్లకు క్రీడాకారులను ఎంపిక చేస్తామని ఫిజికల్ డైరెక్టర్లు తెలిపారు.

రాయపోలు(దుబ్బాక): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. వాలీబాల్, ఖోఖో, కబడ్డీతో పాటు పలు అథ్లెటిక్స్ పోటీలకు దౌల్తాబాద్, రాయపోలు మండల స్థాయి ఎంపిక ప్రక్రియకు పోటీలు ఏర్పాటు చేశారు.

వృథాగా పోతున్న నీరు



దుబ్బాకరూరల్(దుబ్బాక):దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నీటి ట్యాంక్ నుంచి నీళ్లు వృథాగా పోతున్నాయి. నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్యాంక్‌కు ఉన్న నల్లాలకు మూతలు లేక పోవడంతో ప్లాస్టిక్ బాటిళ్లు పెట్టారు. ప్లాస్టిక్ బాటిళ్లు పెట్టడం వల్ల నీరంగా వృథాగా పోతోంది. అధికారులు స్పందించి నల్లాలకు మూతలు బిగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. దుబ్బాకరూరల్

కనువిందు చేసేలా రామసముద్రం పార్కు

ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి



రామసముద్రం చెర్వు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాక:పర్యాటకులు, పిల్లలకు కనువిందు చేసే విధంగా రామసముద్రం చెరువుపై మల్టీ ప్లే సిస్టమ్ పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ చెరువుగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నియోజక వర్గ కేంద్రమైన దుబ్బాకలోని రామసముద్రం చెరువుపై నిర్మించతలపెట్టిన మల్టీ ప్లే సిస్టమ్ పార్క్ సాధ్య సాధ్యాలను పార్క్ ఎక్స్‌ఫర్ట్స్‌తో ఎమ్మెల్యే చర్చించారు. రూ. కోటితో నిర్మిస్తోన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్టీ ప్లే సిస్టమ్ పార్క్‌కు ఎంత ఖర్చయినా ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా ఉందని, దుబ్బాక పట్టణ ప్రజలకిచ్చిన హామీ మేరకు రామసముద్రం చెరువును మినీ ట్యాంకుబండ్‌గా మారుస్తామని తెలిపారు. మినీ ట్యాంకుబండ్ కోసం ప్రభుత్వం రూ. 4.96 కోట్లు కేటాయించిందని, ట్యాంకుబండ్ నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయని చెప్పారు. సీఎం కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఇస్తున్న ప్రోత్సాహంతోనే రామసముద్రం చెరువును ఆధునాతన పద్ధతుల్లో మినీ ట్యాంకుబండ్‌గా మారుస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండవెల్లి ఎల్లారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి సంజీవరెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ భోగీశ్వర్, టీఆర్ఎస్ నాయకులు ఆస స్వామి, రొట్టె రమేశ్, పల్లె రామస్వామిగౌడ్, బిల్ల ప్రసాద్, ఇస్తారిగల్ల స్వామి, కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవనానికి నిధులు మంజూరు..

దుబ్బాక:నియోజక వర్గ కేంద్రమైన దుబ్బాకలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 లక్షల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం దుబ్బాక విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో దళిత సంఘాలు, ఇతర సంఘాల ప్రజలు, ప్రభుత్వ అధికారులు సభలు, సమావేశాలను జరుపుకునే విధంగా భవన నిర్మాణం చేపడుతామన్నారు. భవన నిర్మాణానికి కావాల్సిన నాలుగెకరాల ప్రభుత్వ భూమిని ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గ కేంద్రంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి నిధులు ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఇందులో మొదటి విడత కింద రూ. 50 లక్షలు విడుదల చేసిందని, నిధులకు సంబంధించిన జీవో నంబర్ ఆర్టీ 356ను విడుదల చేసిందన్నారు.

మోడల్ స్కూల్ టీఆర్ఎస్వీ కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని మోడల్‌స్కూల్/కళాశాల టీఆర్ఎస్వీ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లోకం నవీన్ (మిరుదొడ్డి), ఉపాధ్యక్షులుగా మద్దెల నవీన్ (మిరుదొడ్డి), ర్యాకం పూజ, ప్రదాన కార్యదర్శిగా అగురం నరేందర్ (లక్ష్మీనగర్), సంయుక్త కార్యదర్శులుగా ఎల్లగారి కల్యాణ్ (చిట్టాపూర్–దుబ్బాక), గజభింకార్ మానస (మోతె), సాంస్కృతిక కార్యదర్శిగా గొట్టం హరీశ్ (మిరుదొడ్డి), క్రీడాకార్యదర్శిగా రంగమైన శిరీష (మిరుదొడ్డి), మీడియా ఇన్‌చార్జిగా ఎండీ. సన (అల్వాల), కార్యవర్గ సభ్యులుగా అన్నెబోయిన నిహారిక (మల్లుపల్లి), ఇందూరి అనూష (మల్లుపల్లి), కిచ్చన్నగారి మహేష్ (లింగుపల్లి), ముత్యాల సంతోష్ (మల్లుపల్లి), ఎరుకల సాయితరుణ్ (మిరుదొడ్డి), రాజూరి రాహుల్ (మల్లుపల్లి), రంగనమైన మనూశ (కాసులాబాద్) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక మండల వ్యసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపురెడ్డి, వైస్ చైర్మన్ వంజరి శ్రీనివాస్, ఎంపీటీసీ ధార స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ ధార మల్లయ్య, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగాల వెంకట్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు వల్లాలల సత్యనారాయణ, టీఆర్ఎస్వీ దుబ్బాక నియోజక వర్గం ఇన్‌చార్జి అస్క స్వామి, టీఆర్ఎస్ మండల యువజన విభాగం మండల అధ్యక్షుడు బలిజ రమేష్ , నాయకులు గొట్టం స్వామి, మద్దెల చంద్రంల నేతృత్వంలో జరిగాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందించారు.



నియామక పత్రాలు అందిస్తున్న బాపురెడ్డి తదితరులు

Zone Guide

నేడు కూరగాయల సంత

దుబ్బాకరూరల్(దుబ్బాక):దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని లచ్చపేటలో ప్రతి గురువారం కూరగాయల సంత నిర్వహిస్తారు. ఈసంతకు మండలంలోని ప్రజలే కాకుండా సరిహద్దు జిల్లాలకు చెందిన ప్రజలు సంతకు వచ్చి కూరగాయల క్రయ విక్రయాలు చేస్తారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి



మిరుదొడ్డి(దుబ్బాక): సంస్కృతి సంప్రదాయ బద్ధంగా జరుపుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన గణేష్ విగ్రహాలను కాకుండా మట్టితో చేసిన గణేష్ ప్రతిమలనే పూజించాలనిమండల పరిధిలోని భూంపల్లి విద్యార్థులు బుధవారం నినదించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని కోరుతూ విద్యార్థులు మట్టి విగ్రహాల తయారీలో నిమగ్నమయ్యారు. మట్టి విగ్రహాల తయారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తయారీ విధానాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. తయారు చేసిన మట్టి విగ్రహాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్ నారాయణ, ఉపాధ్యాయులు జి. జనార్ధన్‌రెడ్డి, సి. జయప్రకాష్‌రెడ్డి, ఎ. సురేశ్, జి. గిరేందర్, ఆర్. భూపాల్, ఆర్. సత్యనారాయణ, పెంటయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



డప్పు రత్నం రాజనర్సు
అంశం :గ్రామాభివృద్ధి
ఆకారం సర్పంచ్

ప్రశ్న: మీగ్రామాలల్లో హరిత హారంలో ఎన్ని మొక్కలు నాటారు.
జవాబు: హరితహారంలో 4000 వరకు వివిధ రకాల మొక్కలు నాటాం.
ప్రశ్న: మీగ్రామం ఇంతకు ముందుకు ఏగ్రామ పంచాయతీ పరిధిలో ఉండేది?.
జవాబు: మాగ్రామం మొదటి నుంచి గ్రావ పంచాయతీయే
ప్రశ్న: మీగ్రామంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు.
జవాబు: మాగ్రామంలో 1600 మంది ఓటర్లు ఉన్నారు.
ప్రశ్న: మీ గ్రామంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి
జవాబు: మాగ్రామంలో 600 కుటుంబాలు ఉన్నాయి
ప్రశ్న: మీ గ్రామంలో ఎంత మంది జనాభా ఉన్నారు.
జవాబు: మాగ్రామంలో 2000లకు పైగా జనాభా ఉన్నారు.
ప్రశ్న: మీ గ్రామంలో ఎన్ని కులాలకు చెందినవారు ఉన్నారు
జవాబు: మా గ్రామంలో మాల, మాదిగ, గౌడ్స్, రెడ్డి, కొమట్లు, ముదిరాజ్‌లు, గొల్లకుర్మలు, కమ్మర్లు, పద్మశాలిలు, వడ్రంగి, బెస్తవారు, మంగళి, కుమ్మర్లు, అవుసుల, ఎరుకల, గుర్రంమాల, ఒడ్డెర కులాలకు చెందిన వారు ఉన్నారు.
ప్రశ్న: సీసీ రోడ్లు పూర్తయ్యాయా
జవాబు: ఎమ్మెల్యే రామలింగారెడ్డి సహకారంతో మాగ్రామం అభివృద్ధిలో మందుకు దూసుకు పోతుంది.
ప్రశ్న: మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లా కలెక్షన్లు ఇచ్చారా
జవాబు: ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నల్లా కలెక్షన్లు ఇచ్చాం.
ప్రశ్న: మిషన్‌కాకతీమ పథకం ద్వారా చెరువులు అభివృద్ధి చెందాయా
జవాబు: మిషన్‌కాకతీయ పథకం ద్వారా చెరువులు అభివృద్ధి చేశాం. –దుబ్బాకరూరల్



హలో సాక్షి..

గజ్వేల్ : 90101 44459,
గజ్వేల్ రూరల్ : 9866009677
కొండపాక : 97053 47327,
జగదేవ్‌పూర్ : 80087 25788,
వర్గల్ : 97053 47321,
ములుగు : 94400 36994,



గజ్వేల్‌రూరల్ : నగర పంచాయతీ పరిధిలోని పిడిచెడ్ రోడ్డు మహతి పాఠశాల ముందు భాగంలో గుంతలమయమైన రోడ్డుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ దారిగుండా 'మిషన్ భగీరథ' పనులు కొనసాగడంతో రోడ్డంతా ధ్వంసమై నడవడానికి వీలులేకుండా పోయింది. –గజ్వేల్‌రూరల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

కబడ్డీ.. కబడ్డీ.. గేమ్ ఘరూ



క్రీడాజట్ల ఎంపికను ప్రారంభిస్తున్న పట్టణ చైర్మన్ భాస్కర్



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

గజ్వేల్‌రూరల్ : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అండర్–14, అండర్–17 బాలబాలికల విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా జట్ల ఎంపిక కార్యక్రమం పట్టణంలోని సాయి జీడీఆర్ పాఠశాల ఆవరణలో ప్రారంభమైంది. అయితే బుధవారం బాలుర విభాగంలో జరిగిన క్రీడా జట్ల ఎంపిక కార్యక్రమానికి హాజరైన సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న క్రీడాపోటీలలో పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయి మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. ఎంపీపీ చిన్న మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఎంఈవో సునీత మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో వారిలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడాపోటీలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. క్రీడా జట్ల ఎంపికలో భాగంగా చైర్మన్ భాస్కర్ వాలీబాల్‌ను షాట్ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సాజిద్ వ్యవహరించగా... నగర పంచాయతీ కమిషనర్ శంకర్, పీడీ ఎలియాస్‌రావు, మైనార్టీ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ గణేష్‌గౌడ్, లయన్స్‌క్లబ్ గజ్వేల్‌శాఖ అధ్యక్షుడు ఉప్పల మధు, జోనల్ చైర్మన్ పరమేశ్వరచారి, వార్డు కౌన్సిలర్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు ప్రారంభం

వర్గల్(గజ్వేల్):మండల కేంద్రంలోని నవోదయ విద్యాలయ స్టేడియం వేదికగా బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు కొనసాగే ఈ పోటీలలో తొలిరోజు బాలురకు ఆటల పోటీలు జరిగాయి. మండల వ్యాప్తంగా ఉన్న 13 ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. వర్గల్ హైస్కూల్ పీడీ భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో వ్యాయామ ఉపాధ్యాయులు స్వామి, సురేఖ అండర్–14, అండర్–17 విభాగాలుగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఆయా అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన బాలురతో మండల స్థాయి జట్లను ఎంపిక చేశారు. అండర్–14 విభాగం నుంచి 31 మంది క్రీడాకారులను, అండర్–17 విభాగం నుంచి 31 మందిని మండల స్థాయికి ఎంపిక చేసినట్లు పీడీ భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం బాలికలకు ఆటపోటీలు నిర్వహించి జట్లను ఎంపిక చేస్తామన్నారు.

అన్ని రంగాల్లో యువత రాణించాలి



అక్కారంలో వాలీబాల్ కిట్‌ను అందజేస్తున్న గజ్వేల్ సీఐ సతీష్

గజ్వేల్‌రూరల్ : యువత అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని గజ్వేల్ సీఐ సతీష్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అక్కారం గ్రామంలో ఫ్రెండ్లీ పోలిసింగ్‌లో భాగంగా నిర్వహించిన టోర్నీలో గ్రామ యువజన సంఘం సభ్యులతో పోలీసులు క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ మాట్లాడుతూ యువత విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా ఉన్నత లక్ష్యం చేరుకునే దిశగా కృషి చేయాలన్నారు. ప్రజలతో మమేకమయ్యేందుకే ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్, యువజన సంఘాల సభ్యులతో పాటు గజ్వేల్ ఎస్‌ఐ కమలాకర్, సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మట్టి గణపతులనే పూజించాలి



గజ్వేల్‌రూరల్ : గజ్వేల్‌రూరల్ : వినాయక నవరాత్రోత్సవాల్లో మట్టి గణపయ్యలనే ప్రతిష్ఠించాలని 'రామకోటి భక్త సమాజం' వ్యవస్థాపకులు రామకోటి రామరాజు పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో జల కాలుష్యంతో పాటు వాతావరణ కాలుష్యం జరుగుతుందన్నారు. చెరువుల్లో ఈ వినాయకులను నిమజ్జనం చేయడంతో అందులో ఉండే చేపలు, ఇతర జీవరాసులకు నష్టం వాటిల్లుతుందని, భక్తులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను కాకుండా మట్టి గణపయ్యలను ప్రతిష్టించి... వాటినే పూజించాలన్నారు.

– రామకోటి రామరాజు

మరిన్ని జోన్ వార్తలు
12వ పేజీలో...

న్యూస్ బాక్స్

చేతిరాత నైపుణ్యంపై అవగాహన

కొండపాక(గజ్వేల్):మండల కేంద్రమైన కొండపాక ఆదర్శ పాఠశాలలో తెలంగాణ జాగృతి సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ (చేతిరాత నిపుణుడు) ఎజాజ్ అహ్మద్ బుధవారం చేతిరాతపై నైపుణ్యత శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజాజ్ అహ్మద్ మాట్లాడుతూ రోజూ క్రమం తప్పకుండా ఒక గంట పాటు చేతి రాతపై దృష్టి సారిస్తే నైపుణ్యతను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వన్నీసా, మండల జాగృతి నాయకులు రాంకిషన్‌జీ, గోపాల్‌రెడ్డి, వినోద్ కుమార్, లాల్ బహద్దూర్ శాస్త్రి, హరినాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి విద్యార్థులను తరలించొద్దు

గజ్వేల్‌రూరల్ : ప్రైవేట్ స్కూల్ బస్సులు పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నాయని ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ కన్వీనర్ రమణాకర్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలకు వచ్చే విద్యార్థులను అధిక సంఖ్యలో బస్సులలో తరలిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు.సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కిషోర్, నవీన్, విజయ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

తెలంగాణలో కళాకారుల పాత్ర కీలకం

గజ్వేల్‌రూరల్ : కళాకారులు తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కీలకంగా వ్యవహరిస్తారని వెన్నెల కళాబృందం ప్రవీణ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జానపద దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని పలు కళాశాలల్లో కళాబృందం ఆధ్వర్యంలో జానపదాలను బతికించండి... కళాకారులను ఆదుకోండి అంటూ తమ ఆటపాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు లక్ష్మణ్, ప్రశాంత్, ఎల్లం, రాజేందర్, సోమ్‌నరేష్, కనకయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

జగదేవ్‌పూర్(గజ్వేల్):మండలంలోని తిగుల్, చేబర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ప్రజలకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రాంచంద్రం మాట్లాడుతూ పంపిణీ చేసిన మొక్కలను నాటి సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



గజ్వేల్‌రూరల్ : రైతులు పంటలు సాగుచేసే ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈఓ) సూచించారు. బుధవారం మండల పరిధిలోని బంగ్లావెంకటాపూర్ గ్రామంలోని పలువురు రైతులకు చెందిన భూముల మట్టి నమూనాలు సేకరించి.. భూసార పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓలు ప్రియాంక, రజితలు మాట్లాడుతూ రైతులు పంటలు సాగుచేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. దీని వల్ల భూమిలో ఎంతమేర నత్రజని, భాస్వరం, పొటాష్‌ల పరిణామం ఏమేరకు ఎంటుందో తెలుసుకోవచ్చన్నారు. ఫలితాలను బట్టి రైతులు సాగుచేసే పంటలకు అవసరమయ్యే ఎరువులు ఎంతమోతాదులో వాడాలనే విషయం తెలుస్తుందన్నారు. దీని వల్ల రైతులు సాగు చేసే పంటలలో పెట్టుబడులు తగ్గే అవకాశముందని... రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవడంతో పాటు పంటల సాగులో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
E. రాజు
9666687709

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:(సంతోష్)
జయ జానకి నాయకి
11.00,2.00, 6.00, 9.00
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00
నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

'బోర్డు' వంగింది..సాయం పట్టరూ..!



వర్గల్(గజ్వేల్):బహిరంగ మల విసర్జన నిషేధం..అని చాటి చెప్పే బోర్డే వంగిపోయి సాయం కోసం చూస్తుంది. గజ్వేల్ నియోజకవర్గాన్ని బహిరంగ మల విసర్జన ప్రదేశంగా ప్రకటిస్తూ అధికారులు గ్రామ గ్రామాన ఇబ్బడిముబ్బడిగా ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేశారు. ఒక మంచి ఆశయాన్ని చాటే బోర్డులను పాతించడంలో నిర్లక్ష్యం వహించారు. ఇందుకు వర్గల్ మండలం నాచారం–నర్సంపల్లి రోడ్డు మలుపులో వంగిన బోర్డు నిదర్శనంగా నిలుస్తోంది. బోర్డును నిలబెడతారో.. పోతే పోయిందిలే అని చేతులెత్తేస్తారో..వేచి చూడాల్సిందే. –వర్గల్

Zone Guide

నేడు నాచగిరిలో ప్రత్యేక సమావేశం

వర్గల్(గజ్వేల్):నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ క్షేత్రంలో గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు మాస్టర్‌ప్లాన్‌పై ప్రత్యేక సమావేశం జరుగుతుందని ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆలయ చైర్మన్ కొట్టాల యాదగిరి తదితరులతో ఆలయ అభివృద్ధి అంశంపై 'గడా' అధికారి హన్మంతరావు సమీక్ష జరుపుతారని చెప్పారు.

నేడు వర్గల్‌లో ప్రతిభా పురస్కారాలు

వర్గల్(గజ్వేల్):వర్గల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు పీఆర్టీయూ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పీఆర్టీయూ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ వేదికపై మండలంలోని వివిధ పాఠశాలల్లో పదోతరగతిలో అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఆలయ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం



శంభు దేవాలయ చైర్మన్‌గా నియామకమైన రాంచంద్రమూర్తిని సన్మానిస్తున్న నరేందర్



వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ పబ్బోజు శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం

కొండపాక(గజ్వేల్):మండలంలోని దుద్దెడలో గల స్వయంభు శంభు దేవాలయ చైర్మన్‌గా గొల్లపల్లి రాంచంద్రమూర్తి, వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్‌గా పబ్బోజు (కమ్మరి) శ్రీనివాస్ పదవీ ప్రమాణ స్వీకారాలు చేశారు. ఈ రెండు దేవాలయాలను ప్రభుత్వం ఎండోమెంట్‌లో తీసుకోవడంతో చైర్మన్లు, డైరెక్టర్లను నియామకం చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ఆమోదంతో ప్రభుత్వం పంపించిన నియామక పత్రాలను సిద్దిపేట, మెదక్ జిల్లాల దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టరు శివరాజ్ అందజేస్తూ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఒక్కొక్క దేవాలయానికి చైర్మన్‌తో పాటు 5గురు డైరెక్టర్లను నియామకం చేసింది. స్వయంభు .శంభు దేవాలయ చైర్మన్‌గా గొల్లపల్లి రాంచంద్రమూర్తిని డైరెక్టర్లుగా ప్రవీణ, బాలాజీ, నూనె కుమార్, ఐలవ్వ, శంకర్‌లను ప్రభుత్వం నియామకం చేసింది. కాగా ఇద్దరు డైరెక్టర్లు నూనె కుమార్, ఐలవ్వ ప్రమాణ స్వీకారోత్సవాలనికి హాజరు కాకపోవడంతో చైర్మన్ రాంచంద్రమూర్తి, డైరెక్టర్లు ప్రవీణ, బాలాజి, శంకర్‌లచే దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టరు శివరాజ్ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్‌గా శ్రీనివాస్

దుద్దెడలోని వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్‌గా పబ్బోజు (కమ్మరి) శ్రీనివాస్‌ను, డైరెక్టర్లుగా పెద్ది గంగాధర్, మిద్దె భూమయ్య, తలారి వెంకటలక్ష్మి, రమేష్‌చందర్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బుధవారం సిద్దిపేట, మెదక్ జిల్లాల దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టరు శివరాజ్ చైర్మన్ పబ్బోజు (కమ్మరి) శ్రీనివాస్, గంగాధర్, భూమయ్యలచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు డైరెక్టర్లు వెంకటలక్ష్మి, రమేష్ చందర్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కాలేదు. ఈసందర్భంగా రెండు దేవాలయాల చైర్మన్లు గొల్లపల్లి రాంమూర్తి శర్మ, పబ్బోజు శ్రీనివాస్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, ఎంపీటీసీ బాకి భూమవ్వ, ఎంపీపీ భర్త అనంతుల నరేందర్ , మాజీ చైర్మన్లు పబ్బోజు రాజయ్య, చింతకింది రఘు, నాయకులు మంచాల శ్రీనివాస్, దేశాయిరెడ్డి, గోనె శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్ (చిన్న) తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ



ఖమ్మంపల్లి నిధుల దుర్వినియోగంపై విచారణ చేస్తున్న ఈఓపీఆర్డీ ఆనంద్‌మేరీ

కొండపాక(గజ్వేల్):మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ నిధులపై బుధవారం ఈఓపీఆర్డీ ఆనంద్‌మేరీ విచారణ చేశారు. ఈమేరకు గ్రామ పంచాయతీ నిధులను సర్పంచ్ దామలక్ష్మి దుర్వినియోగం చేశారంటూ గ్రామ యువకులు ఆర్టీఐకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఒక్క రోజు మాత్రమే కుక్కలను చంపే మందుకు రూ. 60 వేలు ఖర్చుయినట్లుగా సర్పంచ్ లక్ష్మి రిజిస్టర్‌లో రాశారు. బయట కుక్కల మందు లీటరు ధరను తెలుసుకోగా రూ. 450 ఉందని తెలిపారు. మిషన్ కాకతీయ పథకంలో చెరువుకు మరమ్మతు రావడంతో చెరువులో ఉన్న ఏళ్ల కిందటి చెట్లను గ్రామ పంచాయతీ సమక్యంలో రూ. 1,51 లక్షలకు పాడగా గ్రామ పంచాయతీకి మాత్రం రూ. 1. 25 లక్షలు మాత్రమే జమ చేశారని గ్రామ యువకులు తెలిపారు. గ్రామంలో ఇదివరకటి మరమ్మతు పనికి వాడిన రాళ్లను బయటకు తీసి సర్పంచ్ సొంత పనులకు వాడుకున్నాడని తెలిపారు. సుమారు రూ. 2 లక్షల వరకు నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ యువకులు ఈఓపీఆర్డీ ఆనంద్‌మేరీకి వినతిపత్రం రూపంలో అందజేశారు. దీంతో పాటు గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ ఆర్టీఐకి ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ కోసం వచ్చిన ఈఓపీఆర్డీ ఆనంద్‌మైరీ ఎంక్వైరీ చేశారు. ఎంకై ్వరీ విషయాన్ని రెండు మూడు రోజుల్లో డీపీఓకు నివేదిస్తామన్నారు. నిధుల దుర్వినియోగం విషయాన్ని తొందరగా బయట పెట్టాలని గ్రామస్తులు ఈఓపీఆర్డీని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ దామలక్ష్మి, ఎంపీటీసీ మల్లేశం యువకులు రాజు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మహిళలు

ఆర్థికాభివృద్ధి సాధించాలి



గజ్వేల్‌రూరల్ : ప్రభుత్వం అందిస్తున్న రుణాల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆంధ్రాబ్యాంక్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ రాజు సూచించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం యాదగిరి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘం మహిళా అధ్యక్షులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు, వారి పిల్లలకు ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో ఉపాధి పొందేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గజ్వేల్ సహకార సంఘం బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ప్రవీణ్, కోర్సు కోఆర్డినేటర్ విజయ్‌కుమార్, సీసీలు కృష్ణలీల, డీఎంజీ చారి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన యువకులు





కొండపాక(గజ్వేల్):మండలంలోని మేదినీపూర్ సర్పంచ్ విరుపాక లావణ్య సమక్షంలో, గ్రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం పథకంలో వివిధ రకాల మొక్కలను శ్రమదానంలో భాగంగా నాటారు. మొక్కల ఆవశ్యకతపై గ్రామంలో బైక్ ర్యాలీ తీస్తూ నినాదాలు చేశారు. బుధవారం గ్రామంలోని ప్రతి గల్లీలో ఉన్న రోడ్ల వెంట, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సుమారు 300 మొక్కలు నాటి గ్రామస్తులను ఆలోచింపచేశారు.కార్యక్రమంలో సర్పంచ్ భర్త రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాంలు,యువకులు నాగరాజు, రమేష్,శ్రీనివాస్,రాజు ఉన్నారు.

చెత్త బుట్టలు పంపిణీ

జగదేవ్‌పూర్(గజ్వేల్):మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలోని బుధవారం డీపీఓ సురేష్‌బాబు గ్రామ ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఇంటింటికీ పంపిణీ చేసిన బుట్టలను ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తడి,పొడి చెత్తను బుట్టలో వేసి డంపింగ్ యార్డులోని వేయాలని కోరారు. అనంతరం డీపీఓ సురేష్‌బాబును వీడీసీ కమిటీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య, ఎంపీటీసీ భాగ్యమ్మ, సభ్యులు భిక్షపతి, కృష్ణ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ





అనంతుల శ్రీనివాస్
అంశం : హరితహారం
ఎంపీడీఓ,వర్గల్

సాక్షి: హోమ్‌స్టెడ్ ప్లాంటేషన్ ఎలా సాగుతుంది?

అధికారి: ప్రస్తుతం మండలంలోని పాములపర్తిలో హోమ్‌స్టెడ్ ప్లాంటేషన్‌కు శ్రీకారం చుట్టాం. ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నాం.

సాక్షి: ఎన్ని మొక్కలు నాటేలా ప్రణాళిక చేశారు?

అధికారి: 'గడా' అధికారి హన్మంతరావు, డీపీఓ సురేష్‌బాబు సూచనలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాం. మొత్తం 940 ఇళ్లకు గాను ప్రతి ఇంటిలో 14 మొక్కలు నాటాలన్నదే లక్ష్యం. ఇంటి ఆవరణలో స్థలం లేనివారికి మొక్కల సంఖ్య తగ్గుతుంది. స్థలం ఉన్నవారికి ఎన్ని మొక్కలైనా ఇస్తున్నాం.

సాక్షి: ఏఏ రకాల మొక్కలు నాటిస్తున్నారు?

అధికారి: మల్లే, గులాబి, మందారం, బహుమియా, దానిమ్మ, మామిడి, నిమ్మ, బాదం, పనస, జామ, సీతాఫలం, కొబ్బరి, ఉసిరి తదితర 14 రకాల మొక్కలు నాటిస్తున్నాం.

సాక్షి: మొక్కలు నాటించే ప్రక్రియ ఎలా సాగుతుంది?

అధికారి: గ్రామంలో వార్డుల వారీగా పంచాయతీ కార్యదర్శులు, యువకులను సమన్వయ పరిచాం. మొక్కల ప్రాధాన్యత వివరిస్తూ మహిళలను సమాయత్తం చేశాం. ఈఓపీఆర్డీ మేరీ స్వర్ణకుమారి నేతృత్వంలో వీరంతా ప్రతి ఇంటికి మొక్కలు చేరవేశారు. గుంతలు తీసి మొక్కలు నాటే పక్రియ 80 శాతం ముగిసింది.

సాక్షి: మొక్కలు నాటడం ఎప్పటి వరకు పూర్తవుతుంది?

అధికారి: స్పెషల్ డ్రైవ్‌గా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుంది. గురువారం వరకు మొక్కలు నాటడం పూర్తవుతుంది. –వర్గల్


హలో సాక్షి..

హుస్నాబాద్ :	94909 77500
హుస్నాబాద్ రూరల్ :	94409 45276
కోహెడ :	94415 70891
కోహెడ రూరల్:	99496 57888
అక్కన్నపేట :	96664 97071
మద్దూరు:	78937 87844

సాక్షి సిద్దిపేట

మన హుస్నాబాద్

గురువారం I ఆగస్టు I 24 I 2017



ఇళ్ల మధ్య ట్రాన్స్‌ఫార్మర్ వద్దు



మండలంలోని గాంధీనగర్ చర్చి దగ్గర ఇళ్ల ముందు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. వర్షాలకు ట్రాన్స్ ఫార్మర్ ఎర్తు వైర్ల చుట్టూ నీళ్లు నిలుస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

-హుస్నాబాద్‌రూరల్

వాట్సాప్ చేయండి..


మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440945276

చెట్లకిందే చదువులు



చెట్లకింద పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు



పాకురుపట్టి, పెచ్చులూడుతున్న పాఠశాల పైకప్పు

- గొల్లకుంట సర్కారు బడి దుస్థితి
- ఐదు తరగతులకు రెండే గదులు
- అందులో ఒక దానికి పాకురు
- భయంతో చెట్ల కింద చదువు చెబుతున్న ఉపాధ్యాయులు
- గదులు నిర్మించాలని కోరుతున్న తల్లిదండ్రులు

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన చేస్తామని చెబుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ పెద్దల మాటలకు ఆచరణలో మాత్రం పాకురు పడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరు విద్యార్థులను వెక్కిరిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా పల్లెల్లోని ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకునే వారే కరువయ్యారు. పట్టణాల్లో, మండల కేంద్రాల్లో అన్ని హంగులతో గురుకుల పాఠశాలలను నిర్మిస్తున్న ప్రభుత్వం పల్లెల్లోని పాఠశాలలను విస్మరిస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గొల్లకుంట ప్రభుత్వ పాఠశాలలో 36 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి బోధించడానికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాలకు రెండు తరగతి గదులుండగా అందులో ఒక దానికి పాకురు వచ్చి ఎప్పుడు కూలుతుంతో తెలియని దుస్థితి నెలకొంది. దీంతో భయపడుతున్న ఉపాధ్యాయులు చెట్టు కిందే బోర్డు ఏర్పాటు చేసి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. వర్షం వస్తే మాత్రం వరండాలో ఉండాల్సిన పరిస్థితి. ఓ వైపు బడి బాటలో బాగంగా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని ప్రచారం చేసిన విద్యాశాఖ అధికారులు, మరో వైపు పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించక పోవడంపై తల్లిదండ్రుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు స్పందించి పాఠశాలకు అదనపు తరగతి గదిని మంజూరు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

తరగతి గదిని చూస్తే భయమైతాంది..



పాకురుపట్టిన మా తరగతి గదిని చూస్తే భయమైతాంది. వర్షం పడితే తరగతి గది అంతా ఊరుస్తుంది. వర్షం వచ్చినప్పుడు అన్ని తరగతి గదుల విద్యార్థులను ఒకే తరగతి గదిలో కూర్చోబెడతారు.

–శ్రీనిత,4వ తరగతి

ప్రతిపాదనలు పంపించాం..



గొల్లకుంట ప్రాథమిక పాఠశాలలో రెండు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. అవి మంజూరు కాగానే నిర్మాణాలు ప్రారంభిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

–మారంపల్లి అర్జున్,ఎంఈఓ,అక్కన్నపేట

న్యూస్ బాక్స్

గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని అన్ని గ్రామాల్లోని గణేష్ మండపాల నిర్వహకులు తప్పని సరిగా పోలీస్‌ల అనుమతి తీసుకోవాలని మద్దూరు ఎస్‌ఐ ఎన్.వీరేందర్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..మైక్, డీజేలకు అనుమతి కోసం చలాన చెల్లించి ఏసీపీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలందరూ సామరస్యంగా నవరాత్రులను జరుపుకోవాలన్నారు.

హరిత తెలంగాణ కావాలె

కోహెడరూరల్(హుస్నాబాద్): ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి రాష్ట్రంహరితతెలంగాణ కావాలని ఎంపీపీ ఉప్పల స్వామి ఆకాంక్షించారు. మండలంలోని సముద్రాలలో హరితహరంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. రైతులకు, గ్రామస్తులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, సర్వర్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఎం నేతలవి వట్టి ఆరోపణలు

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలోకి చొరబడి సభను అడ్డుకున్న కాంగ్రెస్, సీపీఎం కార్యకర్తలపై కేసులు నమోదు అయితే దానికి టీఆర్‌ఎస్ నేతలను నిందించడం ఏంటని టీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దామెర మల్లేశం ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ..రేబర్తి సర్పంచ్‌ను కులం పేరుతో దూషిస్తే ఆయన ఫిర్యాదే మేరకే కేసు నమోదు అయిందన్నారు. ఈ ఘటనకు టీఆర్‌ఎస్ పార్టీ, ఎమ్మెల్యేకు, ఎంపీపీకి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్, సీపీఎం నేతలు కావాలనే టీఆర్‌ఎస్ పార్టీని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేతలు సుధాకర్, భాస్కర్, రత్నం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్

హుస్నాబాద్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదివుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ సుద్దాల చంద్రయ్య మాట్లాడుతూ..సమాజంలో విద్యతోనే గుర్తింపు వస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఇంటర్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.500 నగదు ప్రొత్సాహకాన్ని అందిస్తానని ఆయన ప్రకటించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మంగ, ప్రిన్సిపాల్ దేవస్వామి, అధ్యాపకులు ఎస్.ఎస్.రాజు, బండారి ఎల్లయ్య, అఫీద్‌మియా, టీఆర్‌ఎస్ విద్యార్థి నాయకులు రమేష్‌నాయక్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఇసుక కొరత తీర్చాలి



కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలో ఇసుక కొరతతో అనేక నిర్మాణాలు నిలిచిపోతున్నాయి. అధికారులు అనేక ఆంక్షలతో ఇసుక సరఫరాకు అనుమతి ఇవ్వడమే ఇందుకు కారణం. స్థానికులు ఉచితంగా తంగళ్లపల్లి శివారులోని మోయతుమ్మెద వాగు ఇసుక తరలించుకోవడానికి అనుమతివ్వాలి.

– చుక్క అశోక్, కోహెడ.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram city Union Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Bathini Laxmaiah, s/o: Venkataiah, Age: 56 years, Occ: Business, R/o: Husnabad village and post Husnabad mandal of Karimnagar dist (presently Siddipeta dist)by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

An open plot admeasuring 168.06 square yards or 140.48 square meters belongs to dismantled tiled roof house bearing Gramapanchayath H.no: 18-102 in survey number 872 within the boundaries East: Open plot of Bathini Ramulu, West: Open place of Bathini Krishanaveni, North: 18.0" wide road, South: Open place of Uppula Shankaraiah, is situated at Husnabad village & Gramapanchayath of Husnabad of Karimnagar dist (now presently Siddipeta dist) bounded on:
North: 18.0" wide road , South: Open place of Uppula Shankaraiah, East: Open plot of Bathini Ramulu, West: Open place of Bathini Krishanaveni Is situated Husnabad village & Gramapanchayath of Husnabad of Karimnagar dist (now presently Siddipeta dist)

Date: 23-08-2017


Sd/- G.Laxmana Murthy, Advocate
Huzurabad. Cell: 9440369866.

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.

ఎమ్. చంద్రారెడ్డి
9912220353

వెండితెర



వెంకటేశ్వర థియేటర్: గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్: మాయామాల్ (భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్: నక్షత్రం (ముల్కనూర్)



తీన్.. మార్..

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఉర్రూతలూగించాయి. -హుస్నాబాద్

రాజకీయాల కోసం అట్రాసిటీ కేసులు పెట్టడం దుర్మార్గం

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సుందరగిరి భాస్కర్



మాట్లాడుతున్న సందరగిరి భాస్కర్

మద్దూరు(హుస్నాబాద్): రాజకీయ ఉనికి కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సుందరగిరి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోజరిగిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అంబేద్కర్ దళితుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ఆనాడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధిన విషయలును రాజ్యాంగంలో చేర్చడన్నారు. కానీ ప్రస్తుతం అగ్రవర్ణలు రాజకీయల కోసం దాన్ని ఉపయోగించుకుంటున్నాయన్నారు. తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం తమ జాతిని అవమాన పర్చడమేనన్నారు. కొండ మధుసుదన్ రెడ్డి మాట్లాడుతూ..సమస్యలను పరిష్కరించాలని కోరిన నాయకులపై కేసులు పెట్టి భయభ్రంతులకు గురి చేయడం దారుణమన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు నాచగోని పద్మవెంకట్‌గౌడ్ మాట్లాడుతూ..మండలంలోని వంగపల్లికి రోడ్డు కావాలని, ధర్మారం పిట్టల గూడెంకు కరెంట్ ఇవ్వమని అడినందుకు కేసులు పెట్టి వేదించడం దారుణమన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం దృతరాష్ట్ర పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు దాసరి కళావతి, టీడీపీ మండలాధ్యక్షుడు ఆకుల ప్రభాకర్, వివిధ పార్టీల నాయకులు బోడికే ఎల్లస్వామి, తాజ్ మహ్మద్, రాచకొండ ఉప్పెలయ్య, జనర్ధన్ రెడ్డి, బీమయ్య, తిరుపతి రెడ్డి, ఆలేటి రవి, నర్సింహ్మా చారి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయిలకు కల్యాణలక్ష్మి వరం

హుస్నాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి అమ్మాయిలకు వరం అని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలకు చెందిన 37 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువ గల చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి ఏదో విధంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, తహసీల్దార్ వాణి రెడ్డి, ఎంపీడీఓ అశోక్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాంగోపాల్ రావు, ఆర్ఐ రత్నాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



హుస్నాబాద్: కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

పల్లెకు వచ్చే వారికి చెట్లు స్వాగతం పలకాలె..

హుస్నాబాద్‌రూరల్: హరితహారంలో భాగంగా రోడ్లకు ఇరువైపుల నాటే మొక్కలు, వృక్షాలుగా మారి పల్లెలకు వచ్చే అతిథులకు నీడతో స్వాగతం పలకాలని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆకాంక్షించారు. హరితహారంలో భాగంగా బుధవారం హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని తోటపల్లి, జనగామకు వెళ్లే రోడ్లకు ఇరువైపులా 1100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఉమ్మడి మండలంలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య మంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీడీఓ కొత్త అశోక్‌రెడ్డి, సర్పంచ్‌లు యాదగిరి, బొడ్డు ఈశ్వర్, ఎంపీటీసీ అశోక్‌బాబు, ఏపీ వేణుమాధవ్, ఏపీఎంలు శ్రీనివాస్, రాజు, టీఆర్ఎస్ నాయకులు మ్యాక నారాయణ, వెంకట్రావిఁరెడ్డి, రమేశ్‌నాయక్, ఉపసర్పంచ్‌లు అల్లాడి రాజ్‌కుమార్, పోగుల సత్యం, పోలవేని సంపత్, కోతి యాదగిరి, బాలురాజు పాల్గొన్నారు.

హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

అక్కన్నపేట (హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అల్పాహర హోటల్‌ను బుధవారం ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ భూక్య మంగ, సర్పంచ్ జాగిరీ వసంత, కుందనవానిపల్లి సర్పంచ్ అలేటి నిర్మల పాల్గొన్నారు.

ఆడబిడ్డల కష్టం తీర్చడానికే 'భగీరథ'

ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

కోహెడరూరల్(హుస్నాబాద్): ఆడబిడ్డల కష్టం తీర్చేందుకే ప్రభుత్వం మీషన్ భగీరథ పథకం చేపట్టిందని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నాగసముద్రాల, బస్వాపూర్, పోరెడ్డిపల్లిలో మహిళా భవనం, గ్రామపంచాయతీ, పాఠశాల భవనం నిర్మాణాల పనులకు ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డితో కలసి ఆయన శంకుస్థాపన చేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ప్రజలతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. బస్వాపూర్‌లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రిజనల్ మెనేజర్ కృష్టయ్య, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డితో కలసి గ్రామంలో ఉన్న 25 మహిళ సంఘం గ్రూపులకు రూ. 1 కోటి 28లక్షల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వామి, జడ్పీటీసీ సభ్యుడు పొన్నాల లక్ష్మణ్, సింగిల్ విండో చెర్మన్ కర్ర శ్రీహరి, రాష్ట్ర నాయకులు దేవేందర్‌రావు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆవుల మహేందర్, మార్కెట్ కమిటీ చెర్మన్ తైదాల రవిందర్, సర్పంచ్‌లు తాటిపాముల శ్రీనివాస్, పద్మ, సక్రు, యామ రాజు, ఎంపీటీసీ సభ్యులు కొక్కుల రమేశ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

Zone Guide

నేడు తీజ్ ఉత్సవాలు

హుస్నాబాద్: గిరిజనుల ఆరాధ్య పండుగ అయిన తీజ్ ఉత్సవాలను హుస్నాబాద్ పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎంపీపీ భూక్య మంగ, మాజీ జడ్పీటీసీ బీలునాయక్ వేర్వేరు చోట్ల ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, ఎంపీ వినోద్‌కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సేవా కార్యక్రమాలపై యువత దృష్టి పెట్టాలి

కోహెడ(హుస్నాబాద్): యువత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు.. ఆదర్శంగా ఉండాలని ఎంఈఓ సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యువజన సంఘాల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పర్యావరణ పరిరక్షణపై యువత ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వలుస సుభాష్, రమేశ్, విజయకుమార్, లింగం, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



డాక్టర్. లావణ్య
అంశం : సీజనల్ వ్యాధులు
ఇన్‌చార్జి వైద్యాధికారిణి, కోహెడ

ప్రశ్న: సీజన్ వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?
జవాబు: సీజన్ వ్యాధుల నివారణకు ప్రజలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై 9 సబ్ సెంటర్లలో ఏఎన్ఎంలతో అవగాహన కల్పించాం. పంచాయితీ కార్యదర్శులతో వాటర్ ట్యాంక్‌లలో క్లోరినేషన్, గ్రామాలలో మురికి కాలువలలో శానిటేసన్ పనులు నిర్వహించాం.
ప్రశ్న: గ్రామాల్లో ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించారా?
జవాబు: సీజన్ వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పింస్తున్నాం.
ప్రశ్న: పీహెచ్‌సీలో, సబ్ సెంటర్లలో తగినన్ని మందులు అందుబాటులో ఉన్నాయా?
జవాబు: మండలంలోని 9 సబ్ సెంటర్లలో సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని మందులు అందుబాటులో ఉన్నాయి.
ప్రశ్న: కుక్కకాటు, పాముకాటుకు మందులు అందుబాటులో ఉన్నాయా..?
జవాబు: కుక్కకాటుకు ఏఆర్వీ, పాముకాటుకు ఏఎస్వీ మందులు అన్ని సబ్ సెంటర్లలో అందుబాటులో ఉన్నాయి.
ప్రశ్న: మండలంలోని చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందించే ప్రక్రియ ఎంతవరకు వచ్చింది?
జవాబు: మండలంలోని 21 గ్రామాల్లో 9236 మంది చిన్నరులను గుర్తించాం. కోహెడ పీహెచ్‌సీతో పాటు 9 సబ్‌సెంటర్లలో 4840 మందికి వ్యాక్సిన్ వేశాం. సెప్టెంబర్ 25 లోపు కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం.
ప్రశ్న: పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లలో ఏఎన్ఎంలు, సిబ్బంది ఉన్నారా..? అన్ని సెంటర్లలలో ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటున్నారా..?
జవాబు: బస్వాపూర్‌లో ఏఎన్ఎం–1, నాలుగు హెల్త్‌అసిస్టెంట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏన్ఎంలు సబ్‌సెంటర్లలో అందుబాటులో ఉంటున్నారు. ఆకస్మిక తనీఖీ నిర్వహిస్తున్నాం.

– కోహెడ(హుస్నాబాద్)